



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 65 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ గురువారం 14 నవంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## త్వరలో తెలుగులోనూ ఎంబీబీఎస్



### ప్రధాని మోదీ కీలక ప్రకటన

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కార్పొరేట్ ధోరణి పెరిగిపోయి అనేక విమర్శలు వ్యక్తం అవుతున్నా.. ఇప్పటికీ వైద్యులు అంటే సమాజంలో చాలా గౌరవం. డబ్బు కల్చర్ కారణంగా అపవాదులు వస్తున్నా.. వైద్యులను మనందరం చాలా ఉన్నతంతా చూస్తాం. అలాంటి వైద్యులు అయ్యేందుకు ఎంబీబీఎస్ చదువు ప్రస్తుతం పూర్తిగా ఇంగ్లిష్ మీడియంలోనే ఉంది. భారత్ వంటి అనేక ప్రాంతీయ మిగతా 2లో..

## ట్రంప్ గేమ్ మొదలైంది!





### హైదరాబాద్ యూఎస్ వీసా అప్లికెంట్లకు షాకింగ్ న్యూస్..

**వాషింగ్టన్ :** అమెరికాలో ట్రంప్ గెలిచిన నాటి నుంచి ఇండియన్స్ లో ఆందోళనలు పెరుగుతున్నాయి. ఇప్పటికే గ్రీన్ కార్డ్ హోల్డర్లకు పుట్టే పిల్లల పౌరసత్వం విషయంలో వచ్చిన వార్తలు ఆందోళనను గురిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే మరో విషయం వెలుగులోకి వచ్చింది. యునైటెడ్ స్టేట్స్‌ను సందర్శించాలనుకునే వ్యక్తుల కోసం వీసా ప్రాసెసింగ్ సమయం భారీగా మిగతా 2లో..

## సోషల్ మీడియాలో పోస్టులపై పిల్...

## హైకోర్టు తీవ్ర ఆగ్రహం!





**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

సోషల్ మీడియా వేదికగా అసభ్యకర పోస్టులు పెడుతున్నవారిపై పోలీసులు కేసులు పెడుతున్న సంగతి తెలిసిందే. ఈ విషయంలో ఆ పార్టీ ఈ పార్టీ అనే తారతమ్యాలు లేవని.. ఎవరినీ ఉపేక్షించేది లేదని ప్రభుత్వం స్పష్టంగా చెబుతోంది. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై అభ్యంతరం తెలుపుతూ హైకోర్టులో పిల్ దాఖలైంది. దీనిపై కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడుతున్నవారిపై పోలీసులు కెసులు పెడుతున్న సంగతి తెలిసిందే. దీనిపై జర్నలిస్టు విజయ బాబు హైకోర్టులో పిల్ వేశారు. దీనిపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. దీనిపై స్పందించిన ఉన్నత మిగతా 2లో..

## శక్తిమంతులైన ముఖ్యమంత్రుల్లో చంద్రబాబు

# నెంబర్ వన్



**చంద్రబాబు తర్వాత నితీశ్‌కుమార్, యోగి ఆదిత్యనాథ్, ఎంకే స్టాలిన్, మమత బెనర్జీ**

**అత్యంత శక్తిమంతులైన టాప్ టెన్ నేతల్లో చంద్రబాబుకు ఐదో స్థానం**

**మొదటి 4 ర్యాంకుల్లో ప్రధాని మోదీ, మోహన్ భాగవత్, అమిత్ షా, రాహుల్ గాంధీ**

**ఈ మేరకు 'ఇండియా టుడే' కథనం**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

టీడీపీ అధినేత చంద్రబాబుని అపర చాణక్యుడు అంటారు. ఆయన రాజకీయ వ్యూహాలు కొన్ని సార్లు గతి తప్పవచ్చు కానీ ఆయన బలం మిగతా 2లో..

## డీఎస్సీపై లోకేష్ క్లారిటీ..!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఏపీలో డీఎస్సీ నోటిఫికేషన్ అంతకంతకూ వాయిదా పడుతోంది. తాజాగా నోటిఫికేషన్ ఇచ్చేందుకు సిద్దమైన ప్రభుత్వం చివరి నిమిషంలో వాయిదా వేసుకుంది. ఈ నేపథ్యంలో అభ్యర్థులు డీఎస్సీ ప్రకటనపై ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇవాళ అసెంబ్లీలో డీఎస్సీపై కీలక ప్రకటన చేశారు. బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అడిగిన ప్రశ్నకు సమాధానంగా లోకేష్ ఈ వివరాలు వెల్లడించారు. ఏపీ అసెంబ్లీలో ఇవాళ ఉదయం ప్రశ్నోత్తరాల సమయంలో బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు 1998 మిగతా 2లో..

## దక్షిణాదిపై మోడీ చిన్నచూపు



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఇప్పటికే పలు సందర్భాల్లో ప్రధానమంత్రి మోడీ, కేంద్ర ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మరోసారి తన అసంతృప్తిని వెల్లగక్కారు. మరోసారి.. మోడీపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాలను బయటపెట్టారు. దక్షిణాది రాష్ట్రాలపై ప్రధాని మోడీ చిన్నచూపు చూస్తోందని రేవంత్ మరోసారి మిగతా 2లో..



## నో ఇంపాక్ట్ !

### వైసీపీని లైట్ తీసుకున్న కూటమి

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

మొత్తానికి చూస్తే వైసీపీ తనకు తానే తగ్గి అసెంబ్లీకి వస్తే ఓకే కానీ ఇక మీదట ఎవరూ రావాలని కోరేదీ ఉండదు, పిలిచేది ఉండదని అంటున్నారు. స్వయం కృతాపరాధం అని అందుకే అంటారు. ఎవరి ఆలోచనలతో వారే దెబ్బ తింటారు. రాజకీయాలలో మిగతా 2లో..


## ఏపీ బడ్జెట్‌పై జగన్ ఫైర్

### సూపర్ సిక్స్ తప్పించుకోవడానికే కూటమి ఎత్తులు : మాజీ ముఖ్యమంత్రి జగన్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ శ్రీలంక అయిపోతుందంటూ గతంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, దగ్గుబాటి పురందేశ్వరి వంటి కూటమి నేతలు వైసీపీ హయాంలో చేసిన ప్రచారాన్ని మాజీ సీఎం జగన్ ఇవాళ మరోసారి గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్ర బడ్జెట్ ఎలా ప్రవేశపెట్టారంటూ వారిని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరునెలలు అవుతుంటే ఇప్పుడు బడ్జెట్ ను నామమాత్రంగా ప్రవేశపెట్టారని ఆరోపించారు. గతంలో కూటమి నేతలు చెప్పిన మాటల్ని జగన్ గుర్తు చేశారు. గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం శ్రీలంక అయిపోతుందంటూ ఓ పద్ధతి ప్రకారం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తమకు అనుకూల మైన ఎల్లో మీడియా ద్వారా అబద్ధాలు ప్రచారం చేశారని జగన్ ఆరోపించారు. అధికారం లోకి వచ్చిన తర్వాత ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్ని తప్పించుకునేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారని ఆక్షేపించారు. అధికా రం చేపట్టిన ఆరు నెలల తర్వాత పూర్తి బడ్జెట్ పెట్టలేక ఓటాన్ బడ్జెట్ పెట్టి తప్పించుకు న్నారని విమర్శించారు. నటనలో చంద్రబాబు మామ ఎన్టీఆర్‌ను మించిపోయారన్నారు. గతంలో వైసీపీ మిగతా 2లో..

## శ్రీరెడ్డిపై యాక్షన్ షురూ



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విపక్ష నేతలైన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, వంగలపూడి అనితపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టిన మిగతా 2లో..

## ఎరుపు పార్టీల వైపు వైసీపీ మొగ్గు ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో ఏ కూటమిలో చేరకుండా ఒంటరిగా ఉన్న వైసీపీకి ఇపుడు ఆ ఒంటరి తనం ఎంతటి భయంకరమో అర్థం అవుతోంది. అన్నీ బాగా ఉన్నపుడు సోలోగా ఉన్నా ఓకే. కానీ ఇబ్బందులు వచ్చినపుడే ఆసరాగా ఎవరో ఒకరు ఉండాలని ఆర్ధం అవుతుంది. గ్రాస్ రూట్ లెవెల్‌లో బూత్ దాకా విస్తరించి ఉన్న తెలుగు దేశం పార్టీకి కూడా పొత్తులు అవసరం అయినపుడు వైసీపీ ఇంకా మొగ్గ దశలోనే ఉంది కదా ఎందుకు పొత్తులు అవసరం లేదూ అన్న ప్రశ్నలు ఉండనే ఉన్నాయి. అయితే గడచిన కాలం అంతా అలా వైసీపీకి సరిపోయింది. అందుకే హుషార్ చేసింది. 2012లో పార్టీ పుట్టినపుడు వైఎస్సార్ మీద వచ్చిన సానుభూతి ఆ పార్టీకి ఆక్సిజన్ అయింది. ఇక జగన్ ని జైలు పాలు చేసినపుడు మరింతగా వచ్చిన సానుభూతి 2014 ఎన్నికల్లో ఆ పార్టీకి పెట్టుబడి అయింది. అదే ఇంధనంగా చేసుకుని పాదయాత్ర చేసి 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. ఇక అధికారంలో ఉన్నపుడు ఎవరి మద్దతు అసలు అవసరం లేదు. మళ్లీ మేమే 175 సీట్లూ మిగతా 2లో..

## జగన్ పులివెందులలో షర్మిల పాగా ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయమని డిమాండ్ చేస్తున్నది టీడీపీ అయితే కాదు, కాంగ్రెస్ నుంచి ఆయన సొంత చెల్లెమ్మ షర్మిల. ఆమె ఎందుకు ఇలా అంటున్నారు అన్నది కూడా విశ్లేషించుకోవాల్సి ఉంది. అసెంబ్లీకి వెళ్లని వారు రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాల్సిందే అని ఆమె స్పష్టం చేశారు. మీరేదో ప్రజా సమస్యలను ప్రస్తావన చేసి ప్రజల గొంతుకను సభలో వినిపిస్తారు అనుకుంటే అది కాదని చెప్పి సభకు నమస్కారం పెట్టారని ఆమె ఆడిపోసుకుంటున్నారు. అందువల్ల తక్షణం రాజీనామాలు ఇచ్చేయండి అని ఆమె జగన్ నే నేరుగా కోరుతున్నారు. ఈ విధంగా షర్మిలకు జగన్ విషయంలో ఒక భారీ అస్త్రమే దొరికినట్లు అయింది. అది బ్రహ్మాస్త్రంగా మార్చుకునే దూకుడు రాజకీయం అయితే ఆమె తప్పకుండా చేస్తారనే అంటున్నరు. పులివెందుల అంటే ముందే చెప్పుకుంటున్నట్లుగా వైఎస్సార్ కుటుంబానికి పెట్టని కోట. జగన్ ఒక్కరే ఆ కుటుంబం కాదు షర్మిల కూడా వైఎస్సార్ బ్లడ్ అనే చెప్పాలి. అందువల్ల అన్న పులివెందుల ప్రజలకు న్యాయం చేయడంలేదని చెల్లెమ్మ ఇక మీదట మరింత ధాటీగా విమర్శలు చేసే చాన్స్ ఉంది. ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో ఈ ఎమ్మెల్యే అసెంబ్లీకి వెళ్ళి అడిగారా అని జనం ముందుకు వచ్చి నిగ్గదీసే పరిస్థితి రానుంది. ఇకపోతే 2024 ఎన్నికల్లో షర్మిల కడప ఎంపీ సీటుకు పోటీ చేశారు. అప్పట్లోనే ఆమె పులివెందులకు కూడా పోటీ చేస్తారు అన్న చర్చ వచ్చింది. అయితే జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నారు, దాంతో సిట్టింగ్ సీటులో సీఎం మీద పోటీ అంటే ఎందుకొచ్చిన రిస్క్ అని భావించి ఆమె తన దాయాది అయిన అవినాష్ రెడ్డి మీద పోటీ చేశారు. ఆమె మిగతా 2లో..

# ఎడిటర్ వాయిస్

## హామీలు నెరవేర్చండి!

తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ ప్రజల ఆశలకు అనుగుణంగా లేదు. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రూ.2.94 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్‌లో కీలక రంగాలకు కేటాయింపుల్లో కోత స్పష్టంగా కనిపిస్తోంది. సూపర్ సిక్స్ సహా ఎన్నికల హామీలను పునరావృతం చేయడం మినహా ఎప్పటి నుంచి అమలు చేస్తారో స్పష్టత లేదు. రూ.43,402 కోట్లతో అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టిన వ్యవసాయ బడ్జెట్‌దీ అదేదారి. మొత్తంగా%% ఆదివాసీలు, దళితులు, మహిళలు, మైనారిటీల సంక్షేమానికి నామమాత్రంగానే నిధులు విదిల్చారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలుతోపాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం త్వరలో ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో సరిపెట్టారు. మిగతా హామీల అమలుపై నిర్దిష్టత లేదు. 20 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు, రూ.3000 నిరుద్యోగ భృతిపై దాటవేశారు. 16,347 పోస్టుల భర్తీకి జారీ చేసిన మెగా డిఎస్‌సిని ప్రస్తావించిన ఆర్థిక మంత్రి ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక డిఎస్‌సి, జిఓ నెంబరు 3 పునరుద్ధరణ గురించి నోరుమెదపలేదు. ప్రతి రైతుకూ ఏటా రూ.20,000 ఆర్థిక సాయం అందిస్తామన్న అన్నదాత సుఖీభవ పరిస్థితీ అలానే ఉంది. రాష్ట్రవ్యాప్త పోరాటాల ద్వారా కౌలు రైతులు సాధించుకున్న కౌలు రైతు చట్టాన్ని గత సర్కారు నీరుగార్చడంతో లబ్ధిదారుల సంఖ్య ఘోరంగా పడిపోయింది. పంట రుణాలు, గిట్టుబాటు ధర, ఇన్‌పుట్ సబ్సిడీ, ప్రకృతి ప్రకోపానికి బలైనప్పుడు నష్టపరిహారం తదితర ప్రయోజనాలు కలగాలంటే ప్రస్తుత చట్టాన్ని సవరించాల్సిందే! ఎన్నికల హామీల మేరకు కౌలు రైతుల, రైతు సంఘాల అభిప్రాయాలకు అనుగుణంగా మార్పులు చేసి ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే కొత్త చట్టాన్ని ఆమోదించి, దాదాపు 25 లక్షలుగా ఉన్న కౌలు రైతులను ఆదుకోవడం కనీస ధర్మం. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం ప్రభుత్వ ప్రాధాన్యత అని చెప్పినా, నిర్వాసితులను పట్టించుకున్న పాపాన పోలేదు. జనాభా ప్రాతిపదికన ఆదివాసీలకు 6.59 శాతం నిధులు ఇవ్వాల్సి ఉండగా, కేటాయించింది రూ.7,557 కోట్లు అంటే 2.57 శాతం మాత్రమే. రాష్ట్రంలో 17 శాతంగా ఉన్న దళితులకు రూ.18,497 కోట్లు అంటే 6.28 శాతం మాత్రమే కేటాయించింది. గతంతో పోల్చినా% రూ.1507 కోట్లు తగ్గాయి. ఆకాశంలో సగం అవకాశాల్లో సగంగా ఉండాల్సిన మహిళలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడంపై చూపే ఆత్రం పథకాల అమలులో కానరావడం లేదు. 19 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500 చొప్పున అందిస్తామన్న 'మహాశక్తి' జాడే లేదు. తల్లికి వందనం పథకం కింద విద్యార్థికి రూ.15 వేలు చొప్పున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దాదాపు 80 లక్షల మంది తల్లులకు చెల్లించేందుకు రూ.10 వేల కోట్లకుపైగా కేటాయించాల్సి ఉండగా, విదిల్చింది రూ.2,491 కోట్లే! బాలబాలికలకు, బాలింతలకు సేవలందిస్తున్న అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు పెండింగ్‌లో ఉన్న వేతన పెంపు గురించి ఎక్కడా ప్రస్తావించ లేదు. కార్మికులు, స్కీమ్ వర్కర్ల వేతన పెంపు, సామాజిక భద్రత ఊసే లేదు. మాటిచ్చినట్టుగా విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోగా వేల కోట్ల ట్రూఅప్ భారం మోపుతున్నారు. 59.81 లక్షల స్మార్ట్ మీటర్ కనెక్షన్లు బిగిస్తామనడం గతంలో టిడిపి విమర్శించినట్టు అదానీ, షిరిడీసాయి ఎలక్ట్రికల్ కంపెనీలకు దోచిపెట్టడమే. ఇటీవల కాలంలో తరచూ సంభవిస్తున్న తాగునీటి కాలుష్యం, ఆకస్మిక భారీ వర్షాలతో నీట మునగడం వంటి ఘటనల గురించి ప్రస్తావన కానీ, పరిష్కారం కానీ లేనే లేదు. కార్మికులు, సామాజిక భద్రత వంటి అంశాల జాడే లేదు. అమరావతి రాజధాని నిర్మాణానికి అంతర్జాతీయ ఫైనాన్స్ సంస్థల నుంచి కేంద్రం ఇప్పిస్తామన్న రూ.15 వేల కోట్లు గ్రాంటో? రుణమో? తేల్చలేదు. కొఠారి కమిషన్ సిఫార్సుల ప్రకారం 30 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా, విద్యారంగానికి కేటాయించింది 9.8 శాతం నిధులే. నాడు-నేడు పనుల పూర్తికి, ఉద్యోగ, ఉపాధ్యాయ ఆర్థిక బకాయిలు, 12వ పిఆర్‌సికి సంబంధించిన అంశాల ప్రస్తావనే లేదు. రాష్ట్రంలో ప్రతి పౌరుడిపై లక్షా 44 వేల అప్పుల భారం పడిందన్న ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో మరో రూ.68,743 కోట్ల భారాన్ని మోపడం అన్యాయం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి సర్కారు అమలు చేస్తుందని జనం ఎదురుచూస్తున్నారు కనక వాటిని నెరవేర్చేందుకు పాలకులు చిత్తశుద్ధితో కృషి చేయాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## త్వరలో తెలుగులోనూ ఎంబీబీఎస్

భాషలున్న దేశంలో ఇంగ్లిష్ మీడియంలో మొదటినుంచి చదివిన విద్యార్థులు తక్కువగా ఉంటారు. పైగా వీరంతా ఒక్కసారిగా ఎంబీబీఎస్ కు వచ్చి ఇంగ్లిష్ మీడియంలో చదవడం అంటే చాలా కష్టమైనదే. ప్రతిభావంతులు మాత్రమే అక్కడ వరకు వస్తారు ఏమంత విమర్శలు రావడం లేదు. అయితే, ఇలాంటి పరిస్థితిని నివారిస్తూ కేంద్ర ప్రభుత్వం అత్యంత కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని సాక్షాత్తు ప్రధాని మోదీనే ప్రకటించారు. హిందీ సహా అనేక భాషల్లో.. దేశంలో త్వరలోనే హిందీ సహా పలు భారతీయ భాషల్లో వైద్య విద్యను అందుబాటులోకి తేనున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. కాగా, ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక దేశంలో ఎంబీబీఎస్ సీట్లను లక్ష సంఖ్యలో పెంచామని మోదీ చెప్పారు. వచ్చే ఐదేళ్లలో 75 వేల మెడికల్ సీట్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. బిహార్ లోని దర్భంగలో నిర్వహించిన సభలో ప్రధాని బుధవారం ప్రసంగించారు. దర్భంగలో ఎయిమ్స్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగానే మెడికల్ సీట్ల గురించి ప్రకటన చేశారు. లక్షన్నరకు పైగా ఉన్న 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు' బడుగు బలహీనవర్గాలకు మెరుగైన సేవలందిస్తున్నాయని ప్రధాని తెలిపారు. 4 కోట్ల మంది ప్రజలు వీటి ద్వారా ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాలకు మేలే.. కేంద్రం గనుక ప్రాంతీయ భాషల్లోనూ ఎంబీబీఎస్ విద్యను అందుబాటులోకి తెస్తే అది తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు చాలా మేలు చేయనుంది. ఎందుకంటే.. తెలంగాణలో బీఆర్ఎస్, ఏపీలో వైసీపీ ప్రభుత్వాల హయాంలో భారీగా మెడికల్ కాలేజీలు మంజూరైన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా 2024-25 విద్యా సంవత్సరానికి కొత్తగా 72 వైద్య కళాశాలలకు అనుమతులు మంజూరు చేసినట్లు జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) వెల్లడించింది. అద్భుత అవకాశమే.. మొత్తానికి ప్రాంతీయ భాషల్లో వైద్య విద్య అనేది అద్భుత అవకాశం అనే చెప్పాలి. ప్రతిభ ఉండీ.. ఇంగ్లిష్ భయంతోనో, మరే ఇతర కారణాలతో ఎంబీబీఎస్ చదవడం మానుకునేవారు చాలామంది ఉంటారు. ఇలాంటివారికి కేంద్రం చేస్తున్న కొత్త ఆలోచన మేలు చేకూర్చనుంది.

## ట్రంప్ గేమ్ మొదలైంది!

పెరిగింది. వీసాల కోసం ఇండియన్స్ వేచి ఉండే సమయం ఇప్పుడు కోల్‌కతాలో 500 రోజులకు పెరిగిపోయింది. దీని తర్వాత స్థానంలో నిలిచిన చెన్నైలోని కాన్సులేట్ 486 రోజులలోపు దరఖాస్తులను ప్రాసెస్ చేస్తోంది. ఇక ఆర్థిక రాజధాని ముంబైలో ఈ వెయిటింగ్ టైం 427 రోజులుగా ఉండగా.. దిల్లీలో నిరీక్షణ సమయం 432 రోజులుగా ఉన్నట్లు వెల్లడైంది. ఇక ఇదే సమయంలో హైదరాబాద్ వాసుల విషయంలో వెయిటింగ్ టైం 435 రోజులుగా ఉన్నట్లు వెల్లడించబడింది. వీసాల ప్రాసెసింగ్ విషయంలో భారీగా కొనసాగుతున్న ఆలస్యం చాలా మంది దరఖాస్తుదారులను నిరాశకు గురి చేస్తోంది. బ్యాక్‌లాగ్‌ను తగ్గించడానికి యూఎస్ ప్రభుత్వం కొనసాగుతున్న ప్రయత్నాలు ఉన్నప్పటికీ ఈ పొడిగించిన వెయిటింగ్ టైం కొనసాగుతూనే ఉన్నాయి.

## హైకోర్టు తీవ్ర ఆగ్రహం!

న్యాయస్థానం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై పిల్ దాఖలు చేయడంపై స్పందించిన హైకోర్టు.. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అసభ్యకర పోస్టులు పెట్టినవారిపై పోలీసులు కేసులు పెడితే తప్పేముందని న్యాయస్థానం ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఒకానొక దశలో న్యాయమూర్తులను కూడా అవమానపరిచేలా పోస్టులు పెట్టారని ధర్మాసనం వ్యాఖ్యానించింది! ఈ స్థాయిలో పోస్టులు పెడుతున్నవారిపై పోలీసులు చట్టనిబంధనల్కు అనుగుణంగా వ్యవహరిస్తుంటే.. తాము ఎలా నిలువరించగలమని వ్యాఖ్యలు చేసింది ఉన్నత న్యాయస్థానం! ఈ సందర్భంగా.. పిల్ కు సంబంధించి తగిన ఉత్తర్వ్యులు ఇస్తామని ధర్మాసనం వెల్లడించింది. ఒకవేళ పోలీసులు పెట్టిన కేసులపై అభ్యంతరం ఉంటే సంబంధిత వ్యక్తులు నేరుగా కోర్టును ఆశ్రయించవచ్చని తెలిపింది.

## చిన్నచూపు

ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాల ఆదాయంతో కేంద్రం నడుస్తున్నప్పటికీ.. ఈ రాష్ట్రాలపై మాత్రం శీతకన్ను వేస్తున్నదని చెప్పారు. కేంద్రం నుంచి తెలంగాణ, ఏపీ, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు వస్తున్న నిధులు అత్తెసరే అని దుయ్యబట్టారు. నిధుల్లోనూ కోత స్పష్టంగా కనిపిస్తున్నదని చెప్పారు. తెలంగాణ నుంచి కేంద్రానికి ఒక రూపాయి చెల్లిస్తే తిరిగి 40 పైసలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు. అదే బిహార్‌కు మాత్రం ఆ రాష్ట్రం రూపాయి ఇస్తే రూ. 7.06, ఉత్తరప్రదేశ్ రూపాయి ఇస్తే రూ. 2.73 పొందుతున్నాయని ఆరోపించారు. మోడీ కనుక తెలంగాణ, ఏపీ, కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు సరైన మద్దతు ఇస్తే ప్రతీ రాష్ట్రం కూడా ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను తయారు చేయగలదని రేవంత్ చెప్పారు. కుటుంబ నియంత్రణ పాటించాలని ఒత్తిడి తెచ్చిన కేంద్రం.. ఇప్పుడు జనాభా ఆధారంగా నిధులు పంపకాలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మరోవైపు.. ప్రస్తుత జనాభా ప్రకారంగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేయాలని, అలా చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాధాన్యం ఇచ్చి.. అన్నింటినీ ఒకేలా చూడాల్సిన ప్రధాని మోడీ కేవలం గుజరాత్‌కే ప్రధాని అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరైనా పెట్టుబడిదారు ముందుకు వస్తే గుజరాత్‌కు వెళ్లమని ప్రధాని కార్యాలయం చెబుతోందని సంచలన ఆరోపణలు చేశారు.

## నెంబర్ వన్

మాత్రం ఎపుడూ తగ్గలేదు అన్నది కూడా విశ్లేషణగా ఉంది. బాబు దేశ రాజకీయాల్లో చూస్తే చాలా సీనియర్ మోస్ట్ నేత. అంతే కాదు ఈ రోజుకీ డైనమిక్ లా ఉండే పొలిటిషియన్ అని చెప్పాలి. లేటెస్ట్ గా ఇండియా టూడే చేసిన ఒక సర్వేలో దేశంలో అత్యంత శక్తిమంతులు పదిమందిని తీసుకుంటే ఆ జాబితాలో టాప్ ఫైవ్ లో చంద్రబాబు ఉన్నారు. మొదటి ప్లేస్ లో ప్రధాని నరేంద్ర మోడీ ఉంటే రెండవ ప్లేస్ లో ఆరెస్సెస్ చీఫ్ భగవత్ మూడవ ప్లేస్ లో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, నాలుగవ ప్లేస్ లో రాహుల్ గాంధీ ఉంటే బాబుది అచ్చంగా అయిదవ స్థానం. పైన నలుగురూ జాతీయ రాజకీయాల్లో ఇపుడు కీలకంగా ఉన్నారు.

విభజన ఏపీకి సీఎం గా ఉంటూ కేవలం ప్రాంతీయ రాజకీయాలకే పరిమితం అయిన చంద్రబాబు అయిదవ ప్లేస్ లోకి ఎలా వచ్చారు అన్నదే ఇక్కడ ప్రశ్న. ఆలోచిస్తే దానికి జవాబు కూడా సులువే అని చెప్పాలి. ఎందుకంటే బాబు ఈ రోజు ఏపీకి సీఎం గా ఉన్నా జాతీయ రాజకీయాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నారు. ఆయన రాజకీయ తులాభారంలో తులసీదళంగా ఉన్నారు. ఆయన మొగ్గు ఎటు వైపు ఉంటే వారే రేపటి ప్రధాని అన్నంతగా బాబు బలం ఉంది. బాబుకు ఉన్న ఎంపీల బలం 16 మంది కావచ్చు. కానీ 543 మంది సభ్యులు క్లిగిన లోక్ సభలో అది ఊహకు అందనంత బలం. ఎందుకంటే ఎన్డీయేకు అధికారం మూడవసారి దక్కాలీ అంటే ఈ పదహారు ఎంపీల బలం అత్యంత కీలకం. అందుకే బాబు అత్యంత శక్తివంతమైనవారు అని అంతా అనుకున్నారు. ఆయనకే ఓటేశారు. ఈ ఒక్క నంబర్ గేమ్ లోనే కాదు బాబు వ్యూహాలు ఆయన చాకచక్యం ఆయన అనుభవం ఆయన డైనమిక్ పాలిటిక్స్ ఇవన్నీ కూడా క్రెడిట్ గా తీసుకునే ఆయనకు ఈ టాప్ ర్యాంక్ ఇచ్చారనుకోవాలి. బాబు ఇప్పటికి మూడు దశాబ్దాల క్రితమే జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పారు. ఆయన తలచుకోవాలే కానీ ప్రభుత్వాలు అలా ఏర్పాటూ చేయగలరూ ఉన్న వాటిని లేకుండానూ చేయగలరు. అందుకే తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి ఒక మాటను ది న్యూ ఇండియన్ ఎక్స్ ప్రెస్ ఇంటర్వ్యూలో చెప్పారు. బాబు కనుక తలచుకుంటే దేశానికి కొత్త ప్రధాని వస్తారు అని. అంటే అంతటి పవర్ ఫుల్ చంద్రబాబు అని అర్థం అవడం లేదా. ఇక చంద్రబాబు తాను ఒక్కరే కాదు, తన పార్టీ ఒక్క దానినే కాదు, ఆయనకు ఉన్న మూడు దశాబ్దాలకు పైగా ఉన్న జాతీయ రాజకీయాల అనుభవాలు పరిచయాలతో ఎంతో మందిని కొత్త మిత్రులను సంపాదించగలరు, ఆయన అనుకుంటే ఇండియా కూటమి ఎన్డీయే కూటమే కాదు కొత్త కూటమిని కూడా క్రియేట్ చేయగలరు. 1996లో అటు బీజేపీ ఇటు కాంగ్రెస్ కాకుండా యునైటెడ్ ఫ్రంట్ అని ఒక కొత్త రాజకీయ వేదికను ఏర్పాటు చేసిన బాబు గురించి అందరికీ తెలిసిందే కదా. అందువల్ల ఆనాటి పరిచయాలు బాబుకు ఇప్పటికీ ఉన్నాయి. దేశ రాజకీయాల్లో బాబుకు తెలియని నేత లేరు.

## లోకేష్ క్లారిటీ..!

డీఎస్సీ బాధితులపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనిపై స్పందించిన విద్యామంత్రి నారా లోకేష్. విష్ణుకుమార్‌రాజు ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. 1998 డీఎస్సీ బాధితుల్లో కొందరికి పోస్టులు ఇచ్చామని ఆయన తెలిపారు. అలాగే ఇంకా 600 ఖాళీలు ఉన్నాయన్నారు. త్వరలో వీటిని భర్తీ చేస్తామని తెలిపారు. లీగల్ సమస్యలు రాకుండా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి..వచ్చే ఏడాది ఈ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. వాస్తవానికి గత వైసీపీ సర్కార్ ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్ ను సవరించి అదనపు పోస్టులతో మెగా డీఎస్సీని కూటమి సర్కార్ ప్రకటించింది. కానీ దాని షెడ్యూల్ కానీ నోటిఫికేషన్ గానీ ఇప్పటివరకూ రాల్లేదు. దీంతో అభ్యర్థుల్లో ఆందోళన నెలకొంది. తాజాగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైన సమయంలో ఎస్సీ వర్గీకరణ అమలయ్యే వరకూ దాన్ని ఆపాలని మందకృష్ణ మాదిగ సీఎం చంద్రబాబును కలిసి కోరారు. దీంతో ప్రభుత్వం చివరి నిమిషంలో వెనక్కి తగ్గింది. తాజాగా మంత్రి లోకేష్ మాటల్ని బట్టి చూస్తుంటే వచ్చే ఏడాది డీఎస్సీ పరీక్షలు ఉండబోతున్నాయి.

## నో ఇంపాక్ట్ !

చూస్తే కనుక నిర్ణయాలు చాలా ప్రభావితం చేస్తాయి. సమయానుకూలంగా ఎప్పటికపుడు తమ డెసిషన్లు ఉండాలి. వాటిని జనంతో కనెక్ట్ అయ్యేలా చూసుకోవాలి. ఏ డెసిషన్ తీసుకున్నా నేనూ నా ఇష్టం అనుకోవచ్చు. కానీ రాజకీయాలలో అలా కుదరదు, అది జనంతో కనెక్ట్ అయి ఉంటుంది. వారి పాయింట్ ఆఫ్ వ్యూ లో కూడా ఆలోచించి సర్వ సమగ్రంగా డెసిషన్ ఉండాలి. ఒక వేళ తప్పు చేసినా అది ఒప్పు అని జనం అనుకునేలా ఉండాలి. వైసీపీ విషయానికి వస్తే అసెంబ్లీని బాయ్ కాట్ చేయడం అన్నది పూర్తిగా అధినేత జగన్ నిర్ణయంగానే అంతా చూస్తున్నారు. ఆ పార్టీలో జగన్ కాకుండా పది మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వారిలో కూడా భిన్న వాదనలు ఉన్నాయన్న మాట ఉంది. మరో వైపు చూస్తే అసెంబ్లీకి రాకపోవడం అన్న దాంటో సరైన పాయింట్ అయితే వైసీపీ జనం ముందు ఉంచలేకపోతోంది. మైకు ఇవ్వరు అన్నది ఒక్కటే పాయింట్ గా చెబుతోంది. సభకు వస్తే కదా మైకు ఇచ్చేదో లేదో తెలుస్తుంది అన్నది జనాంతికమైన మాట. ఇక ప్రతిపక్ష హెూదా కావాలి అని వైసీపీ అడగడం కూడా బూమరాంగ్ అవుతోంది. పదవులు హెూదాలు ఉంటేనే తప్ప సభకు వెళ్లరా అన్న అర్థాలు కూడా జనంలోకి పోయేలా ఉన్నాయి. ఏపీలో కూటమి తొలి బడ్జెట్ ని ప్రవేశపెట్టింది. ఆ బడ్జెట్ మీద భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. వాటి విషయంలో చర్చించి సభలో ప్రభుత్వాన్ని ఎండగట్టే చాన్స్ అయితే వైసీపీ పోగొట్టుకుంది అనే అంటున్నారు. అంతే కాదు ప్రజలకు ఏది అవసరమో దానిని గురించి ప్రతీ శాసనసభ్యుడూ సభలో మాట్లాడాలని ఆయన కోరారు. ఇక ప్రతిపక్షం సభకు రావడం లేదు అన్న దానిని ఒక్క మాటలో తేల్చేశారు. ఇక అసెంబ్లీలో మొత్తం 164 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వారితోనే సభ మొత్తం నిండిపోతోంది. ఇక ప్రజా సమస్యల మీద మేము ప్రశ్నిస్తామని బీజేపీ అంటోంది. జనసేన టీడీపీ నుంచి కూడా పలువురు ఎమ్మెల్యేలు ప్రజా సమయ్సల మీద గళం విప్పడానికి రెడీ అవుతున్నారు. దాంతో సభలో సరైన ప్రశ్నలు రావాలే కానీ అర్థవంతమైన చర్చ జరిగే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే ఒకటి రెండు రోజులు మాత్రమే వైసీపీ సభకు హాజరు కాలేదని అంతా అనుకునే పరిస్థితి ఉంది. ఇపుడు మెల్లగా సభ అంటే ఆ మూడు పార్టీలదే అన్నది అర్థం అవుతున్న వేళ వైసీపీ బాయ్ కాట్ ని జనాలు మరచిపోయే పరిస్థితి ఉంది. మొత్తానికి చూస్తే సభకు వైసీపీ గైర్ హాజరు వల్ల ఏ రకమైన ఇంపాక్ట్ అన్నది పడడం లేదని కూడా అంటున్నారు. ఇక అసెంబ్లీని బాయ్ కాట్ చేస్తే ప్రతిపక్ష హెూదా మీద ప్రభుత్వం ఆలోచిస్తుందా అంటే అది అతి పెద్ద డౌట్. ఆ విధంగా ప్రభుత్వాన్ని ఒత్తిడి అయితే చేయలేరు, మరో వైపు హైకోర్టులో కౌంటర్ దాఖలు చేయమని స్పీకర్ సెక్రటరీని అసెంబ్లీ సెక్రటరీని ఆదేశించింది. నాలుగు వారాలు గడువు ఇచ్చింది. ఇది ఒక ప్రాసెస్ గా నడుస్తుంది. ఈ విషయంలో స్పీకర్ ఆఫీస్ తన విచక్షణతో పనిచేస్తుంది కాబట్టి ఎవరూ ఎవరినీ అక్కడ ఆదేశించలేని పరిస్థితి. మొత్తానికి చూస్తే వైసీపీ తనకు తానే తగ్గి అసెంబ్లీకి వస్తే ఓకే కానీ ఇక మీదట ఎవరూ రావాలని కోరేదీ ఉండదు, పిలిచేది ఉండదని అంటున్నారు. సో వైసీపీ తానుగా పొలిటికల్ గా ఐసోలేట్ అయ్యే డెసిషన్ గానే దీనిని విశ్లేషిస్తున్నారు.

# రోడ్ల చెంతనే చెత్త

## అనారోగ్యం పాలవుతున్న ఆవులు




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**

డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం, ఎస్.కె.బి.అర్. కాలేజీ వద్ద స్థానికులు రోడ్డు ప్రక్కన చెత్త వేయడంతో రాత్రి సమయాల్లో ప్లాస్టిక్ కవర్లు రోడ్డు పైకి వచ్చి వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు.ఆ ప్లాస్టిక్ వ్యర్థాలు ఆవులు తినడంతో అనారోగ్యం పాలవుతున్నాయి. మున్సిపాలిటీ వారు ఇంటింటికీ తిరిగి చెత్త సేకరిస్తున్నా.. స్థానికులు రోడ్డు ప్రక్కన చెత్త వేయడం విస్మయానికి గురి చేస్తుంది.దీనిపై మున్సిపల్ అధికారులు స్పందించి స్థానికులు చెత్తను రోడ్డు ప్రక్కన వేయకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఏపీ బడ్జెట్‌పై జగన్ ఫైర్

ప్రభుత్వం 14 లక్షల కోట్లు అప్పు చేసిందని వీరంతా విమర్శలు చేశారని, కానీ అధికారంలోకి వచ్చాక దాన్ని నిరూపించలేక తేలిపోతున్నారని జగన్ విమర్శించారు. అప్పట్లో వైసీపీ ప్రభుత్వానికి అప్పు పుట్టకూడదనే అలాంటి విమర్శలు చేశారన్నారు. తమ ప్రభుత్వం దిగిపోయే నాటికి ప్రభుత్వ అప్పులు నాలుగున్నర లక్షల కోట్లని, గ్యారంటీ ఇచ్చినవి మరో లక్షన్నర కోట్లన్నారు. మొత్తం చూసినా 6 లక్షల కోట్లని ఇప్పుడు బడ్జెట్ లోనే చూపించారన్నారు. అప్పట్లో 14 లక్షలని చెప్పి ఇప్పుడు 6 లక్షలే అని చూపించారన్నారు. దీన్ని బట్టి ఎవరి పాలనలో రాష్ట్రం శ్రీలంక అయిందో చెప్పాలన్నారు. వాస్తవాలు ఇలా ఉన్నా చంద్రబాబు అబద్దాలు మాత్రం ఆగడం లేదని జగన్ ఆక్షేపించారు. చెల్లించాల్సిన బిల్లులున్నాయి, కాయిలున్నాయంటూ చంద్రబాబు ఈ ప్రభుత్వంలో మాత్రమే ఉన్నట్లు చెప్తున్నారని తెలిపారు. ప్రతీ ప్రభుత్వంలో, ప్రతీ సంవత్సరంలో బిల్లులు అప్ లోడ్ అవుతాయని, వాటిలో పెండింగ్ ఉంటాయన్నారు. తాను దిగిపోతూ తమకు ఎన్ని వేల కోట్ల బిల్లులు బకాయిపెట్టి పోయారో జగన్ గణాంకాలతో సహా వివరించారు. అందులో డిస్కంల బకాయిలే 21541 కోట్లు ఉన్నాయన్నారు.

## శ్రీరెడ్డిపై యాక్షన్ షురూ

వ్యవహారంలో ఇప్పటికే కూటమి ప్రభుత్వం యాక్షన్‌కు దిగింది. పలువురు వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలను అరెస్టు చేసి రిమాండ్ కు కూడా పంపారు. వీరిలో కొందరిని కస్టడీలోకి తీసుకునేందుకు కూడా పోలీసులు ప్రయత్నిస్తున్నారు. దీంతో గతంలో కూటమి నేతలపై రెచ్చిపోయిన వైసీపీ నాయకురాలు శ్రీరెడ్డి ఓ వీడియో రిలీజ్ చేశారు. ఇందులో నారా లోకేష్, పవన్ కళ్యాణ్, వంగలపూడి అనితకు, వారి కుటుంబ సభ్యులకు సారీ చెప్తున్నట్లు శ్రీరెడ్డి తెలిపారు. తన కుటుంబ సభ్యులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదన్న ఆలోచనతోనే ఇలా సారీ చెప్తున్నట్లు తెలిపారు. ఇకపై వారి జోలికి రానని చెప్పేశారు. అయితే ప్రభుత్వం మాత్రం ఆమె వ్యవహారాన్ని వదిలిపెట్టేలా కనిపించడం లేదు. శ్రీరెడ్డి గతంలో తన వ్యాఖ్యలపై సారీ చెప్పినా ఇతర వైసీపీ కార్యకర్తల తరహాలోనే ఆమెపైనా చర్యలు తీసుకునేలా కనిపిస్తోంది.

## ఎరుపు పార్టీల వైపు వైసీపీ మొగ్గు ?

మావే అని అధికార దర్పంతో 2024 ఎన్నికల్లో పోటీ చేసినపుడూ పొత్తుల ఆలోచనలు రాలేదు. ఇపుడు 11 సీట్లకే పరిమితం అయి రాజకీయ రాదారి కానరాక అన్నింటా ముళ్ల దారిగా మారుతున్న వేళ ఒక్కండు నీ మొర ఆలకించడు అన్న తీరున వ్యవహారం సాగుతున్న వేళ వైసీపీకి తోడు ఒకరు ఉంటే బాగుంటుంది అని రాజకీయాల్లో ఇన్నాళ్ళకు అనిపిస్తోంది అని అంటున్నారు. అయితే ఎవరితో తోడు చేసుకోవాలి. ఎవరితో జట్టు కట్టాలీ అంటే అందులోనూ కొంత సందిగ్దం ఉంది. కేంద్రంలో బీజేపీ జనసేన టీడీపీ జట్టుగా ఉన్నాయి. ఆ వైపు వెళ్లడం కష్టం. ఇక కాంగ్రెస్ వైపు వెళ్లాలీ అంటే మనసు అందుకు ఒప్పుకోవడం లేదుట. అందుకే వయా మీడియాగా కమ్యూనిస్టులతో దోస్తీ చేస్తే ఎలా ఉంటుంది అన్న కొత్త ఆలోచనలు వైసీపీలో వస్తున్నాయట. కమ్యూనిస్టులు అయితే పోరాటాలకు పెట్టింది పేరు. వారు ప్రజా సమస్యల మీద గట్టిగా నోరు పెట్టి మాట్లాడుతారు. వారితో జట్టు కడితే బలమైన పార్టీగా ఉన్న వైసీపీకి మరింత ఊపు వస్తుందని భావిస్తున్నారుట. అంతే కాదు బూత్ ల వద్ద కూడా ఈ పొత్తులు పనికి వస్తాయని టీడీపీ కూటమి బలాన్ని అక్కడే ఎదిరించి పోల్ మేనేజ్మెంట్ అన్నది గట్టిగా చేసుకోవచ్చు అని కూడా భావిస్తున్నారుట. అయితే వామపక్షాల నుంచి ఏమైనా సంకేతాలు వస్తేనే పొత్తు ప్రతిపాదనలకు సిద్ధం కావాలని చూస్తున్నారుట. తమ వైపు నుంచి అయితే ప్రస్తుతానికి ఏ ప్రయత్నం చేయరని అంటున్నారు.

## జగన్ పులివెందులలో షర్మిల పాగా ?

ఓటమి పాలు అయినా లక్షన్నర దాకా ఓట్ల అయితే తెచ్చుకున్నారు. అందులో పులివెందుల ఓట్లు కూడా చాలానే ఉన్నాయి. అందుకే 2019 కంటే 2024లో జగన్ మెజారిటీ కూడా పులివెందులలో తగ్గిపోయింది. ఇక ఎన్నికల ఫలితాల తరువాత వైసీపీకి దక్కినవి 11 సీట్లే కావడంతో వైసీపీ అసలు బలం తెలిసాక షర్మిల కాంగ్రెస్ చీఫ్ గా మరింత స్పీడ్ గా వైసీపీని ఎటాక్ చేస్తున్నారు. ఇపుడు సభకు గైర్ హాజరు కావాలని జగన్ తీసుకున్న నిర్ణయాన్ని సితం ఆమె గట్టిగానే ఎండగడుతున్నారు. రానున్న నాలుగున్నరేళ్ళూ ఇదే తీరున సభకు హాజరు కాకుండా వైసీపీ అధినేత వ్యవహరిస్తే మాత్రం పులివెందులలో పాగా వేసేందుకు చెల్లెమ్మకు చాన్స్ దొరికినట్లే అని అంటున్నారు. పులివెందులలో ఒక ఎమ్మెల్యేగా తన సోదరుడు ఫెయిల్ అయ్యారని చెబుతూ చెల్లెమ్మ వచ్చే ఎన్నికల్లో ఊరూ వాడా తిరిగి విమర్శలు చేస్తే అది కచ్చితంగా జగన్ రాజకీయం మీద ప్రభావం చూపించే చాన్స్ కూడా ఉంటుంది అని అంటున్నారు. ఇక పులివెందుల ఎమ్మెల్యేల హిస్టరీ చూతే ఇప్పటిదాకా ఏ ఒక్క ఎమ్మెల్యే సభకు వెళ్లకుండా లేరు అనే అంటున్నారు. వైఎస్సార్ సుదీర్ఘ కాలం ప్రతిపక్షంలో ఉన్నా సభకు అటెండ్ అయ్యేవారు. అలాగే వైఎస్ వివేకా సైతం విపక్షంలో ఉన్నపుడే సభకు పులివెందుల ఎమ్మెల్యేగా వెళ్లారు. వైఎస్ విజయమ్మ సైతం ఉమ్మడి ఏపీలో వైసీపీ తరఫున పులివెందుల నుంచి ఎమ్మెల్యేగా సభకు వచ్చారు జగన్ విషయం తీసుకుంటే 2014లో తొలి మూడేళ్ళ పాటు విపక్ష నేతగా పులివెందుల ఎమ్మెల్యేగా సభలో అధికార పక్షాన్ని నిలదీశారు. 2019 నుంచి 2024 వరకూ ఎటూ ఆయన సీఎం గానే ఉన్నారు, కాబట్టి అయిదేళ్లూ పులివెందుల ఎమ్మెల్యే సభలో ఉన్నట్లే లెక్క. ఇపుడు తొలిసారి పులివెందుల ఎమ్మెల్యేగా సభకు గైర్ హాజరయ్యారు. సరిగ్గా ఈ పాయింటే తీసుకుని చెల్లెమ్మ రేపటి రాజకీయం చూపిస్తారు అని అంటున్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ


గురువారం / నవంబర్/14/2024

3

www.viswamvoice.com


సిఎం చంద్రబాబు,మంత్రి లోకేష్‌లను మర్యాద పూర్వకంగా కలిసిన

## టిటిడి డైరెక్టర్ ముని కోటేశ్వరరావు



**రాజమహేంద్రవరం,విశ్వంవాయిస్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ గా నియమితులు అయిన డైరెక్టర్ అక్కిన ముని కోటేశ్వరరావు బుధవారం రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర విద్య, ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ లను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడికి శ్రీవారి ఫోటోను జ్ఞాపికగా అందించారు. తనకు టిటిడి ట్రస్ట్ బోర్డులో అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ సందర్భంగా అక్కిన ముని కోటేశ్వర రావు మాట్లాడుతూ స్వామి వారి భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా, తిరుమల పవిత్ర తను కాపాడే విధంగా,సామాన్య భక్తులకు సైతం స్వామి వారి దర్శనంలో ఎటువంటి ఇబ్బందులు కలగకండా చర్యలు చేపట్టాలని సిఎం చంద్రబాబు సూచించారని తెలిపారు. చంద్రబాబు సూచనలు మేరకు తిరుమలలో భక్తుల సేవలో పునీతం అవు తామన్నారు .ముని కోటేశ్వర రావు వెంట రాజమ హేంద్రవరం నగర ప్రముఖులు చెరుకూరి కృష్ణాజీ, వ్యాపార వేత్త ఈడ్పుగంటి రాజీవ్,పారిశ్రామిక వేత్త అక్కిన శ్రీనివాస్ చౌదరి, మాజీ కార్పొరేటర్,తెలుగు యువత రాష్ట్ర నాయకులు పరిమి శ్రీనివాస్ (వాసు), చెరుకూరి సువీర్జీలు ఉన్నారు.



*మంగళగిరి అరణ్య భవన్ లో నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన శుభసందర్భంలో సుజయ కృష్ణ రంగారావు ని పుష్పగుచ్ఛాం తోను దుస్సాలువ లోతును సత్కరించి, భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని శుభాకాంక్షలు తెలియ చేసిన కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ*

*- విశ్వం వాయిస్ న్యూస్, అమరావతి*

కాకినాడ జిల్లాలో దొంగలించిన

# 600 సెల్ ఫోన్ల రికవరీ

**రికవరీ ఫోన్ల విలువ రూ. 78,00,000 ▸▸ సెల్ ఫోన్ల రికవరీలో ఇదే అత్యధికం.**

**మొబిట్రాక్ కాకినాడ సేవలకు విశేష స్పందన ▸▸ విలువైన ఫోన్ల లభ్యంతో బాధితుల్లో సంతోషం : జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ వెల్లడి**



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్**

చతుష్షష్టి కళల్లో చోర కళ ఒకటి. ఆరితేరిన చోర కళా ప్రియులు ఇతరుల విలువైన మొబైల్ ఫోన్లను తస్కరించి, వాటిని తెగనమ్మి సొమ్ము చేసుకుని విలాసాలకు, జల్సా జీవితానికి అలవాటు పడుతున్నారు. దీంతో మొబైల్ చోరీ ఘటనలకు సమాంతరంగా వాటిని తిరిగి పొందడానికి పోలీసులకు అందే బాదితుల ఫిర్యాదులు కూడా ఉంటున్నాయి. దొంగిలించిన మొబైల్ ఫోన్లను వెతికి పట్టుకుని, తిరిగి సొంతదారులకు అందించే బాధ్యతా విధి పోలీసులదే. దీంతో దొంగిలించిన మొబైల్ ఫోన్లను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పోలీసు శాఖ ప్రత్యేకంగా రూపొందించిన మొబిట్రాక్ అనే సాంకేతిక విధానంతో వెతికి పట్టుకుని సొంతదారునికి పువ్వుల్లో పెట్టి అప్పగిస్తోంది. ఈ క్రమంలో కాకినాడ జిల్లాలో గత కొంత కాలంగా దొంగిలించిన మొబైల్ ఫోన్ల రికవరీకి ఎస్పి విక్రాంత్ పాటిల్ ప్రత్యేక పర్యవేక్షణలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి "మొబి ట్రాక్ కాకినాడ పోలీస్" సేవా విభాగం నిరంతరం ప్రతీ నిమిషం జాగరూకతతో పనిచేస్తున్నది. ఫలితంగా ప్రజలు పోగొట్టుకున్న సెల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేస్తున్నారు. ఈ పరంపరలో జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల క్రైమ్ బృందాల సంయుక్త కృషితో కాకినాడ ఐ.టి. కోర్ బృందంరికవరీ చేసిన సుమారు రూ.78,00,000 విలువైన 600 సెల్ ఫోన్లను దొంగల నుండి రికవరీ చేశారు. వీటినీ కాకినాడ జిల్లా ఎస్పి కార్యాలయంలో బుధవారం ఓ ప్రత్యేక కార్యక్రమంలో సంభందిత ఫిర్యాదిదారులకు జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ నేరుగా



అందజేసారు. దొంగలించిన తమ విలువైన ఫోన్లను రికవరీ చేసి తిరిగి తమకు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందంటూ జిల్లా ఎస్పికి, పోలీసు యంత్రాంగానికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఇటీవల కాలంలో సుమారు రూ.78,00,000 విలువైన 600 సెల్ ఫోన్లను దొంగల నుండి రికవరీ చేశాం అన్నారు. ఈ జిల్లాలో సెల్ ఫోన్ల రికవరీల చరిత్రలో ఇదే అత్యధికం అన్నారు. ఈ మొబి ట్రాక్ కాకినాడ సేవలకు బాదితుల నుంచి విశేష స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. తమ విలువైన ఫోన్ల లభ్యంతో బాధితుల్లో సంతోషం వ్యక్తం అవుతోందని, మాకు కృతజ్ఞతలు తెలుపు తున్నారనీ వెల్లడించారు.



దొంగలించిన, పొరబాటున పోగొట్టుకున్న తమ ఫోన్లను తిరిగి పొందడం కోసం జిల్లా ప్రజలు ఈ "మొబిట్రాక్ కాకినాడ పోలీస్" సేవలను ఉపయోగించు కోవాలని కోరారు. అందుకు "9490617852" నంబర్ వాట్సప్ కు హాయ్ లేదా హాలో అని ఏదైనా చిన్న మెసేజ్ పంపాలని, అలా మెసేజ్ ఇచ్చిన తర్వాత మీకు వచ్చిన లింక్ నందు వివరాలు నమోదు చేయడం ద్వారా ఈ సేవలను పొందు కోవాలని కోరారు. దొంగిలించిన ఫోన్ల రికవరీ కొరకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వెబ్సైటు %ఫ్ట్రజూం://ఞఞ.ఎవఅతీ.ౖశీజ.అఅ% లో కూడా విధిగా తమ ఫిర్యాదులను నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం ఈ రూ. 78,00,000 విలువైన 600 సెల్ ఫోన్ల రికవరీలో విశేషమైన కృషి చేసిన ఐ.టి. కోర్ టీం ఇన్స్పెక్టర్ డి.దుర్గాశేఖర్ రెడ్డి, ఐ.టి.కోర్ బృందం సభ్యులు, ఆయా పోలీస్ స్టేషన్ల ఎస్.ఐ.లు, సి.ఐ.లు, డి.ఎస్.పి.లు, తదితర సిబ్బంది అందరిని ఎస్పీ అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీరామా కోటేశ్వరరావు, ఐ.టి. కోర్ ఇన్స్పెక్టర్ డి.దుర్గాశేఖర్ రెడ్డి, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ పి.ఈశ్వరుడు తదితరులు పాల్గొన్నారు.

7650 మంది అనాద విద్యార్థులకు

# ఆరోగ్య భీమా కల్పన

**జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్**





**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం నవంబర్ 13 : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఎస్సీ , బీసీ సంక్షేమ వసతి గృహాలు, అనాథ ఆశ్రమాలు నివసిస్తున్న సుమారు 7,650 మంది విద్యార్థినీ విద్యార్థులు అనాథలకు ఆరోగ్య భీమా కల్పన కొరకు ఐసిఐసిఐ లాం బార్డ్ హెల్త్ ఇన్సూరెన్స్ తో ఒప్పందం కుదిరిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లో బీసీ, ఎస్సీ సంక్షేమ అధికారులు జిల్లా వైద్య ఆరోగ్యశా ఖ అధికారులు, చిన్నారుల వైద్య నిపుణులతో సమా వేశం నిర్వహించి ఆరోగ్య భీమా అమలు విధి విధా నాలు గూర్చి చర్చించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం గుర్తించిన వ్యా ధులే కాకుండా వసతి గృహ సంక్షేమ అధి కారుల ద్వారా పిల్లలకు సంక్రమించే మరిన్ని వ్యాధులను గుర్తించి ఆరోగ్య బీమా జాబితాలో చేర్చాలని జిల్లాస్థాయి అధికారులను ఆదేశిం చారు. జిల్లాలో ఉన్న 55 సంక్షేమ వసతి గృహాలు, జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యా ర్థుల ఆరోగ్య భద్రతకై ఐసిఐసిఐ లాంబార్డ్ ఆరోగ్య బీమా సదు పాయం కల్పనకు చర్యలు వేగవంతం చేశామన్నారు. ఐసిఐసిఐ లాంబార్డ్ హెల్త్ ఇన్సూరె న్స్ వారు ఇప్పటికీ సంక్షే మ వసతి గృహాలతో నెట్వర్క్ ఆసుపత్రులను అనుసంధానం చేయడం జరిగిందన్నారు. సంక్షేమ వసతి గృహాలలో, జూని యర్ కళాశాలల విద్యా ర్థిని విద్యార్థులు అనా రోగ్యం పాలైన సందర్భం లో ఏఎన్ఎంలు,నర్సులు ప్రాథమిక చికిత్సలు నిర్వహించి వారి తల్లి దండ్రులకు అప్పగించడం జరుగుతోందని తల్లిదం డ్రులు వారి పిల్లల అనా రోగ్య పరిస్థితులను చూసి చలించి పోయి ఆర్థిక స్తోమత లేకపోయినప్పటికీ ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్య సేవలు ఇప్పించి ఆర్థికంగా నానా ఇబ్బందులు పడుతూ వారి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్న దృష్ట్యా వసతి గృహాలు జూనియర్ కళాశా లల విద్యార్థినీ విద్యార్థుల వివరాలను నెట్వర్క్ ఆసుపత్రులకు మ్యాపింగ్ చేస్తూ వారి డేటాను ఆన్లైన్లో పొందుపరచడ%శీ% జరిగిందని వారు అనారోగ్య పరిస్థితు లలో సమీప నెట్వర్క్ ఆసుప త్రులకు చేసిన మ్యాపింగ్ ఆధారంగా ఆయా ఆసుప త్రులకు చేరుకొని వైద్య సేవలను ఒక లక్ష రూపా యలు వరకు ఐసిఐసిఐ లాంబార్డ్ హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా పొందవచ్చునని వీరి డేటా, ఆధార్ కార్డు వివరాల ఆధారంగా ఆసుపత్రి యాజ మాన్యం వారికి నిర్వహించిన చికిత్సలకు సంబంధించిన కె షిటు ప్రకారం వైద్య చికిత్సల నిర్వహించి, ఆ యొక్క చికి త్సల నిర్వహణ బిల్లులను హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ వెబ్సైట్లో పొందుపరుస్తారని ఆయా బిల్లులను ఐసిఐసిఐ లాంబార్డ్ కంపెనీ ప్రతినిధులు ఆసుపత్రిలో ద్వారా ధ్రువీకరి స్తూ బిల్లుల సంబంధించిన నిధులను నెట్వర్క్ ఆసుప త్రులకు చెల్లించడం జరుగు తుందన్నారు. ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితులను బట్టి సీజన్ల వారీగా సంక్రమించే వ్యాధులను కూడా జాబితా లో చేర్చాలన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఎం ఝాన్సీరాణి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని పి జ్యోతి లక్ష్మి దేవి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి టీ ఎస్ ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం దుర్గారావు దొర, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయ అధికారి డాక్టర్ కార్తీక్, చిన్నారుల వైద్య నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

# పాలన పట్ల అవగాహన లేని వ్యక్తి జగన్

**సంపద సృష్టించడం చేతకాక అంకెల గారడీ చేశాడు ▸▸ రాష్ట్రాన్ని డ్రగ్స్‌కు కేంద్ర బిందువుగా మార్చారు**

**యువత జీవితాలతో ఆడుకున్నారు ▸▸ ఇప్పుడు వికాసం వైపు అడుగులు చేస్తున్నాం ▸▸ అపార అనుభవం ఉన్న చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది**

**ప్రజల సంక్షేమానికి తగ్గట్టుగానే బడ్జెట్‌లో కేటాయింపులు ▸▸ సూపర్ సిక్స్ పథకాల అమలుతో ప్రజల్లో సంతోషం అందుకే ఇది మంచి ప్రభుత్వం**

**మన ప్రభుత్వం అని ప్రజలు అంటున్నారు ▸▸ మా జిల్లాను టూరిజం పరంగా అభివృద్ధి చేయండి : అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: గత ఐదేళ్ల విధ్వంస పాలన నుంచి వికాసం వైపు మన రాష్ట్రం అడుగులు వేస్తోంది... ఈ ఐదు నెలల్లో ఎంతో ప్రగతి సాధించామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) గారు అన్నారు. అందుకు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్టే నిదర్శనమన్నారు. ఆ బడ్జెట్ పట్ల రాష్ట్ర ప్రజలంతా హర్షం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో బుధవారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గారు అసెంబ్లీలో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే... ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు కూటమి తరపున సూపర్ సిక్స్ హామీలు ఇవ్వడం జరిగింది. అదే విధానంలో రాజమండ్రి నుంచి కూడా హామీలు ఇచ్చి ఉన్నాము. రాష్ట్ర అవసరాలకు తగ్గట్టుగా బడ్జెట్ కేటాయింపులు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారికి, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ గారికి, మంత్రి నారా లోకేష్ గారికి ధన్యవాదాలు. జగన్ అవగాహన లేని... ఫైనాన్స్ డిసిప్లేన్ లేని వ్యక్తి. సంపద సృష్టించకుండా కేవలం సంక్షేమానికే పరిమితం అయ్యారు. అంకెల గారడీతో అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాల్జేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు అవగాహన చేసుకుని ప్రజల అభిరుచులకు తగ్గట్టుగా బడ్జెట్ రూపొందించేందుకు మనకు ఐదు నెలలు పట్టింది. మౌలిక వసతుల్లో కీలకమైనది రోడ్లు... గత జగన్ పాలనలో రోడ్లను పట్టించుకున్న పాపాన



పోలేదు... ఇక్కడి రోడ్ల పరిస్థితిని రాష్ట్ర... దేశ వ్యాప్తంగానే కాదు... ప్రపంచ వ్యాప్తంగా హేళన చేస్తూ సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు పెట్టడం జరిగింది. గత వైకాపా ప్రభుత్వం కేవలం 1178 కోట్లు రోడ్లకు కేటాయించడం జరిగింది. కానీ కూటమి ప్రభుత్వం 2097 కోట్లు కేటాయించింది. ఇది ప్రజల క్షేమం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. తక్కువ పెట్టుబడితో ఎక్కువగా రాబడి వచ్చేలా అపార అనుభవం కలిగిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు టూరిజం సెక్టార్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చిన సంగతి బడ్జెట్ రూపంలో కనిపిస్తోంది. రూ. 3022 కోట్లు మంజూరు చేశారు. టూరిజం పరంగా తూర్పు గోదావరి జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేయాలని, దానిపై దృష్టి సారించాలని, వచ్చే బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాము. రాజమండ్రిలోని ప్రాచీన హేవ్‌లాక్ వంతెనను టూరిజం స్పాట్‌గా తీర్చిదిద్దేందుకు కేంద్రం వద్ద ఉన్న సాంకేతిక పరమైన సమస్యలను పరిష్కరించి టూరిజం కార్పొరేషన్ నుంచి కూడా నిధులు కేటాయించాలి. గత ఐదేళ్లు వైకాపా టూరిజాన్ని చాలా నిర్లక్ష్యం చేసింది. జే టాక్స్‌లకు పరిమితం చేసి దోచుకోవం... దాచుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చారు. గత ఐదేళ్లు రాష్ట్రాన్ని డ్రగ్స్ కాపిటల్‌గా మార్చేశారు. దేశంతో ఎక్కడ మాదక ద్రవ్యాలు దొరికిన దాని మూలాలు రాష్ట్రంలోనే ఉండేవి. యుతవ జీవితాలతో వైఎస్సార్‌సీపీ వారు ఆడుకున్నారు. ఉపాధి అవకాశాలు లేవు... డీఎస్సీ ప్రకటించలేదు... దీంతో నిరుద్యోగత యువత చాలా నిరాశ చెందింది. కానీ కూటమి ప్రభుత్వం క్రైమ్... డ్రగ్స్ నియంత్రణకు అనుగుణంగా రాజమహేంద్రవరంలో కొత్తగా పోలీస్ బెటాలియన్ ఏర్పాటు చేయడంతో పాటు పోలీసు శాఖకు రూ. 8495 కోట్లు మంజూరు చేయడం శుభపరిణామం. దగా పడిన యువతకు మెగా డీఎస్సీ ఇచ్చారు... ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కంపెనీలతో ఎంఓయూలు చేస్తున్నారు. రాష్ట్రంలో రూ. 65 వేలు కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ ముందుకు వచ్చింది. అలాగే మిథల్ గ్రూప్ అనకాపల్లి వద్ద రూ. లక్షా 45 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇవన్న కూటమి ప్రభుత్వంపై నమ్మకంతోనే. అలాగే రూ. 1215 కోట్లు స్కిల్ డెవలప్‌మెంట్ కోసం కేటాయించారు. అందుకే ఇది మంచి ప్రభుత్వం మన ప్రభుత్వం...అని ప్రజలు భావిస్తున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అసెంబ్లీలో తన ప్రసంగం ముగించారు.

# రైతులకు అందించే రుణ పరిమితులను ప్రతిపాదించాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



కాకినాడ కలెక్టరేట్ : విశ్వం వాయిస్ న్యూస్ : వ్యవసాయ అనుబంధ రంగాల్లో పెట్టుబడి, ఉత్పాదక వ్యయం, ఇన్ ఫుట్ ధరల పెరుగుదల వంటి అంశాల ఆధారంగా 2025-26 సంవత్సరానికి రైతులకు అందించే రుణ పరిమితులను ప్రతిపాదించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ లో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టెక్నికల్ కమిటీ (డీఎల్టీసి-2025-26) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యాన, పట్టు, పాడి, మత్స్య కార్యకలాపాలు చేపట్టే రైతులకు ఉత్పాదక వ్యయం, రాబడులు ఆధారంగా బ్యాంకుల ద్వారా అందించే రుణపరిమితులను ఆయా శాఖల జిల్లా అధికారులు కమిటీకి వివరించారు. ఉత్పాదక వ్యయంలో కనీసం 60 శాతం పంట రుణాలుగా అందించేందుకు ఆయా అంశాల క్రింద స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పరిమితులను కమిటీ నిర్ణయించింది. ప్రధానంగా వరి పంటకు సంబంధించి ఎకరాకు ఖరీఫ్ లో 40 వేలు రూపాయలు, రబీలో 42 వేలు రూపాయలు నిర్ణయించారు. జిల్లాలో రైతులు పండించే వ్యవసాయ ఇతర వాణిజ్య పంటలకు, మత్స్య రంగంలో రోయ్యలు, చేపలు సాగుకు గత ఏడాది నిర్వహించిన పెట్టుబడి మొత్తాలను ఈ సంవత్సరం యధాతథంగా ఆమోదించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా పశు కేసీసీ లబ్ధిదారులకు పాడి గేదేలకు 30వేల రూపాయలు, పాడి ఆవులకు 25వేలు వర్కింగ్ క్యాపిటల్ గా నిర్ణయించారు. కమిటీ నిర్ణయించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పరిమితుల ప్రతిపాదనలను రాష్ట్ర కమిటీ ఆమోదానికి పంపాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులకు ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో డీసీసీబీ సీఈవో ఆర్.వీ.నరసింహ రావు, వ్యవసాయ శాఖ జేడీ ఎన్.విజయ్ కుమార్, పశుసంవర్ధక శాఖ జేడీ ఎస్ సూర్యప్రకాశరావు, మత్స్య శాఖ జేడీ కరుణాకర్, సరికల్చర్ డీడీ బి.గీతారాణి, హార్టికల్చర్ అధికారిణి కె.శైలజ, ఎస్బీఐ డీప్యూటి రీజనల్ హెడ్ నారాయణ, లీడ్ బ్యాంక్ అధికారులు, ఇతర బ్యాంకుల అధికారులు, అభ్యుదయ రైతులు ఆర్.నవీన్ కుమార్, కె.మంగరాజు, డీసీసీబీ బ్యాంకు జీఎం పీ.ప్రవీణ్ కుమార్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇండస్ట్రీయల్ టూర్‌లో పాల్గొన్న లయన్ జి.వి.రావు

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇండస్ట్రీయల్ విజిట్‌లో భాగంగా లయన్ జి.వి. రావు మోడరన్ డిగ్రీ కాలేజీ బీకామ్ విద్యార్థులు తూర్పుగోదావరి జిల్లా వేమగిరిలోని కో కో కోలా బాటిలింగ్ యూనిట్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ జి.వి.రావు మాట్లాడుతూ పరిశీలన సామర్థ్యం పెంపుదలకు, విద్యార్థుల్లో అత్యుత్తమ వ్యాపార నైపుణ్యాల పెంపుదలకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడరన్ డిగ్రీ కాలేజీ అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి కామర్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు జి. మాణిక్యం, వి.రామకృష్ణ,విద్యార్థులు పాల్గొన్నారు.



## రైల్వేలైన్ కోసం యుద్ధ ప్రాతిపదికన సర్వే

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మామిడికుదురు మండలం పాశర్లపూడి నుంచి మొగలికుదురు వరకు నూతనంగా నిర్మించనున్న రైల్వే లైన్ కోసం యుద్ధ ప్రాతిపదికన సర్వే నిర్వహిస్తున్నారు. 12 మంది సభ్యులు మూడు బృందాలుగా ఈ సర్వే చేపట్టారు. పాశర్లపూడిలో 55.10 ఎకరాలు, మామిడికుదురులో 15.76 ఎకరాలు, పెదపట్నంలో 90.20 ఎకరాలు, నగరంలో 71.65 ఎకరాలు, గెడ్డాడలో 7.26 ఎకరాలు, మొగలికుదురులో 23.45 ఎకరాలు భూమి సేకరించనున్నారు. నగరంలో రైల్వేస్టేషన్ ప్రతిపాదించారు.





గురువారం 14/నవంబర్/2024
www.viswamvoice.com
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
విశ్వంవాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

### ఎస్సీ కమీషన్‌ను కల్సిన

## దళిత చైతన్య వేదిక నాయకులు



**రాజోలు నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ విజయవాడ వారిని కలిసి దళిత చైతన్య వేదిక నాయకులు పిర్యాదు చేసారు. ఈ మేరకు బుధవారం దళిత చైతన్య వేదిక నాయకులు రాజోలు అంబేద్కర్ సామాజిక భవనంలో మాట్లాడుతూ ప్రతినెల ఆఖరి తారీఖున పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మండలంలోని ఏదొక గ్రామంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యతను సంబంధిత అధికారులు విస్మరిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమీషన్ డిప్యూటీ డైరెక్టర్ బి.జీవన్ కుమార్ పుత్ర దృష్టికి మంగళవారం దళిత చైతన్య వేదిక నుండి దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ, రాజోలు వైస్ ఎంపీపీ పొలుమూరి శ్యాంబాబు తీసుకెళ్ళినట్లు తెలియచేసారు. రాజోలు మండలంలో గత సెప్టెంబర్, అక్టోబర్ నెలాఖరు తారీఖున సోంపల్లి, చింతలపల్లి గ్రామాల్లో జరిగిన అవగాహన సదస్సులకు మండల స్థాయి అధికారులు హాజరు కాలేదని డిప్యూటీ డైరెక్టర్ జీవన్ పుత్ర కుమార్ కు తెలియచేస్తూ,ఇక మీదట జరిగే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాల అవగాహన సదస్సులకు మండల స్థాయి అధికారులు హాజరు అయ్యేటట్లు తగు చర్యలు తీసుకోవాలని ఎస్సీ కమీషన్ డిప్యూటీ డైరెక్టర్ జీవన్ కుమార్ పుత్రను కోరినట్లు దళిత చైతన్య వేదిక నాయకులు తెలియచేసారు.త్వరలోనే జాతీయ ఎస్సీ కమీషన్ న్యూఢిల్లీ వారిని కూడా కలవనున్నట్లు దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ ఈ సందర్భంగా తెలియచేసారు.

# ఎన్నికలు సజావుగా జరిగేందుకు పార్టీ ప్రతినిధులు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు శాంతియుత వాతావరణంలో పారదర్శకంగా సజావుగా నిర్వహించడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ కోరారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు జిల్లా స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి టీచర్ ఓటర్లు, ఎన్నికల షెడ్యూలు, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, పోలింగ్ కేంద్రాలలో వసతులు కల్పన వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన సోమవారం టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ అయిందని నామినేషన్లు స్వీకరణకు చివరి తేదీ ఈ నెల 18 సోమవారంగా నిర్ణయించడం జరిగిందన్నారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ఈ నెల 19న మంగళవారం ఉంటుందన్నారు. అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణకు చివరి తేదీ నవంబర్ 21 మంగళవారంగా నిర్ణయించారన్నారు. డిసెంబర్ 5వ తేదీ గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారని ఆయన స్పష్టం చేశారు. తదుపరి డిసెంబర్ 9వ తేదీ సోమవారం ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈ ఎన్నికల ప్రక్రియ డిసెంబర్ 12 మంగళవారంతో ముగియనున్నదన్నారు. ఈ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ఒక్కొక్క మండలంలో ఒక్కొక్క పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 3,209 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని, వీరిలో పురుషులు 2,125 మంది కాగా, స్త్రీలు1,084 మంది ఉన్నారని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల వివరాలు ఆలమూరు మండలానికి సంబంధించి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ సమావేశపు హాలు, మండపేట ఎంపీడీవో కార్యాలయం సమావేశపు హలు, కపిలేశ్వరపురం మండలంలో క్లర్క్ రూమ్, ఎంపీడీవో కార్యాలయం, రాయవరం మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం, రామచంద్రపురం మండలంలో పాత తాసిల్దార్ కార్యాలయం, కె.గంగవరం మండలంలో ఎంపీడీవో కార్యాలయం సమావేశపు హాలు, ఆత్రేయపురం మండలంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయం, మల్కిపురం మండలంలో ఎ. ఎఫ్. డి.టి.జూనియర్ కళాశాలలో సఖినేటిపల్లి మండలంలో మండల రిసోర్స్ భవనము నందు, అల్లవరం మండలంలో సౌత్ రన్ వింగ్ మండల పరిషత్ కార్యాలయం నందు, ఉప్పలగుప్తం మండలంలో మండల పరిషత్ అధ్యక్షులు రూమ్ నందు, కాట్రేనికోన మండలంలో ఎంపీడీవో కార్యాలయపు సమావేశపు మందిరం నందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పోలింగ్ కేంద్రాలు నిర్వహణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చునని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ ఆఫీసర్ ఇంచార్జ్ వి.మదన్మోహన్రావు రాజకీయ పార్టీల ప్రతినిధులు బిజెపి తరపున దూరి రాజేష్, తెలుగుదేశం తరపున అల్లాడి స్వామి నాయుడు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున వడ్డీ నాగేశ్వరరావు, బహుజన సమాజ్ పార్టీ తరపున భవాని, సెక్షన్ సూపరింటెండెంట్ మురళీకృష్ణ, ఉప తాసిల్దార్ శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### భక్తులతో కోలాహలంగా మారిన

## ఆంధ్రా శబరిమలై



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని పెదమల్లాపురం పంచాయతీ శివారు సిద్ధివారిపాలెంలోని ఆంధ్రా శబరిమల సిద్ధి పుణ్యక్షేత్రంగా వెలుగొందుచున్న అయ్యప్ప మాలధారులైన స్వాములు, భక్తుల తాకిడి పెరగడంతో ఆలయ ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. ఆంధ్రా శబరిమలైలో అయ్యప్పస్వామి వారికి ప్రీతికరమైన బుధవారం కావడంతో "ఆంధ్రా శబరిమల ట్రస్ట్" ఫౌండర్, ఛైర్మన్, గౌరవ డాక్టర్, భూపతి బిరుదాంకితులు కుసుమంచి శ్రీసత్య శ్రీనివాసరావు గురుస్వామి ఆధ్వర్యంలో స్వామి వారికి పురోహితులు నంబూద్రి వేకువజాము నుండే పలు రకాల పండ్ల రసాలతో పంచామృత అభిషేకాలు, విశేష పూజలను నిర్వహించారు. సుదూర ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామిని దర్శించేందుకు ముందు రోజు వస్తున్న వారికి ఆలయ ఆవరణలో వసతి ఏర్పాటు చేయడంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయ్యప్ప స్వామిని దర్శించుకున్న భక్తులకు ఆలయ విశిష్ఠత, స్వామివారి దర్శనం వల్ల కలిగే పుణ్య ఫలాల గురించి వివరిస్తూ, భక్తులకు స్వామివారి ఆశీర్వచనాన్ని ఛైర్మన్ శ్రీనివాసరావు గురుస్వామి అందిస్తూ ఉన్నారు. ఆలయ స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

### ఆక్రమణకు గురైన

## యన్నం సురేష్ పొలాన్ని పరిశీలించిన డాక్టర్ జ్ఞానసుందరి



**బాపట్ల జిల్లా, విశ్వం వాయిస్ న్యూస్ :** భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన యన్నం సురేష్ పొలాన్ని ఆక్రమించి పొలానికి మధ్యగా జూన్ నెలలో రోడ్డు వేయటంతో సురేష్ రెవెన్యూ అధికారులకు పోలీస్ అధికారులకు విన్నపించుకున్నప్పటికీ పట్టించుకోకపోవడంతో రాష్ట్ర ఎస్సీ కమిషన్ను ఆశ్రయించగా ఎస్సీ కమిషన్ చైర్మన్ స్వయంగా బాధితుని కుటుంబాన్ని పరామర్శించి పొలంలో వేసిన రోడ్డును పరిశీలించి సురేష్ కి అన్యాయం జరిగింది అని గ్రహించి తక్షణమే రోడ్డు తీసివేయాలని అధికారులను ఆదేశించటంతో రెవెన్యూ అధికారులు రోడ్డును తొలగించారని, మరలా ఆగస్టు 25వ తేదీన అక్రమముగా ఒక సమూహంగా వచ్చి సురేష్ ని వారి కుటుంబ సభ్యుల్ని బెదిరించి దుర్భాషలాడి తన పొలం మధ్యలో రోడ్డు వేయడం జరిగింది. ఇలా రోడ్డు వేశారు అని పోలీస్ అధికారులకు రెవెన్యూ అధికారులు దృష్టికి అర్జీ రూపంలో తీసుకువెళ్లి పలుమార్లు వాళ్ళ ఆఫీసుల చుట్టూ తిరిగినప్పటికీ ఫలితం లేకపోవడంతో హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ నేషనల్ కమిటీ వారి దృష్టికి తీసుకురావడంతో ఈ రోజున పెసర్లంక గ్రామంలో సురేష్ పొలంలో అక్రమముగా వేసిన రోడ్డును పరిశీలిస్తే దౌర్జన్యంగా అక్రమముగా ఈ రోడ్డు వేయటం జరిగిందని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిలర్ పీపుల్ నేషనల్ చైర్పర్సన్ డాక్టర్ జ్ఞాన సుందరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓ దళిత కుటుంబానికి చెందిన యన్నం సురేష్ ను కొంతమంది అగ్రవర్ణ పెత్తందారులు రాజకీయ నాయకుల అండదండలతో ఒక గ్రూపు సమూహంతో వచ్చి భయభ్రాంతులకు గురిచేసి వారి పొలాన్ని ఆక్రమించి పొలం మధ్యలో గుండా రోడ్డు వేయటం చాలా దారుణమైన విషయమని సురేష్ పోలీసు అధికారులు కు రెవెన్యూ అధికారులకు అనేకసార్లు అర్జీ రూపంలో విన్నపించుకున్నప్పటికీ పట్టించుకో పోవటం చాలా దారుణమైన విషయమని దీనిపై సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ పొలంలో గుండా అక్రమముగా వేసినటువంటి రోడ్డును తొలగించే విధంగా చర్యలు చేపట్టడానికి ప్రయత్నిస్తాను అని అధికారులు రాజకీయ వొత్తిడులతో సురేష్‌కి న్యాయం జరగని పక్షం లో అధికారులపై చట్టపరమైన చర్యలకి గురి కావాల్సి వస్తుంది అని,యన్నం సురేష్ కి న్యాయం జరిగే విధంగా చూస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సెక్రటరీ కాసుల పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భక్తుల గీత, రాష్ట్ర మీడియా ఇంచార్జ్ కారుమూరు హానోక్ ప్రముఖ న్యాయవాది యరగళ్ళ సాంబశివరావు, అంబేద్కర్ యూత్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి.జి అరుణ్ శాస్త్రి, గోలి శ్రీనివాసరావు, పోలిమెట్ల నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

### అంకెలతో గారడి,

## మోసాలతో మాయ - కూటమి బడ్జెట్..

- బాబు ఉట్టి మాటలకు ఇది మరో నిదర్శనం...
- మాజీ ఎంపీ చింతా అనురాధ.



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2024-25 బడ్జెట్ అంకెల గారడీ, మోసాల మాయగా ఉందని అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ విమర్శించారు. పేరుకే ఇది పూర్తి స్థాయి బడ్జెట్ అని, చివరి నాలుగు నెలల కాలానికి మాత్రమే వర్తిస్తుంది కాబట్టి ప్రభుత్వం గొప్పగా కేటాయింపులను చెప్పుకున్నా, ఆచరణలో అమలు సాధ్యం కానివని, బాబు ఉట్టి మాటలకు ఇది మరో నిదర్శనం అని ఆమె ధ్వజమేత్తారు. మహాశక్తి పేరుతో 19-59 ఏళ్ల మహిళలకు ప్రతి నెల రూ.1,500 ఇస్తామన్న హామీని తుంగలో తొక్కారని, తల్లికి వందనం'లో కోతలు పెట్టడమే కాకుండా, బడ్జెట్లో నిరుద్యోగ భృతి రూ. 3వేల ఊసెత్త లేదని, ఉచిత బస్సు ప్రస్తావనే లేదని, ఇంకా 20 లక్షల ఉద్యోగాలు ఎక్కడ నుండి ఇస్తారని ప్రజలు మండి పడుతున్నట్లు మాజీ ఎంపీ చింతా అనురాధ దుయ్యబట్టారు.

## పి.గన్నవరంలో పంట బోధిలోకి దూసుకెళ్లిన కారు

### నలుగురికి గాయాలు, తప్పిన ప్రాణాపాయం..



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం బెల్లం పూడి వద్ద అదుపు తప్పి పంట బోధిలోకి దూసుకెళ్లిన కారు, శ్రీకాకుళం పెళ్లికి వెళ్లి పి.గన్నవరం తిరిగివస్తుండగా బెల్లంపూడి వద్ద అదుపు తప్పిన కారు,కారులో నలుగురు వుండగా ఇద్దరికీ తీవ్ర గాయాలు కాగా మరో ఇద్దరికి స్వల్ప గాయాలు.

### వైభవంగా తెప్పోత్సవం..

# కోటి దీపాల కాంతులు..

### స్వామి వారిని దర్శించిన భక్తులు..



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేటలోని ప్రసిద్ది చెందిన శ్రీ జనార్దన అగస్తే శ్వరస్వామి వారి తెప్పోత్సవం బుదవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. తెప్పోత్సవం ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారంభించారు. తొలుత వేద పండితులు మంత్రోచ్చారణ తో స్థానిక రథం ఆలయం నుండి స్వామి వార్ల ఉత్సవమూర్తులను పల్లకిలపై ఊరేగించారు. మంగళ వాయిద్యాల నడుమ శ్రీదేవి భూదేవి సమేత స్వామి వార్లు ఉత్సవ వేదిక బురుగుంట చేర్వు వద్ద కు వెంచేశారు.అక్కడ అందంగా తీర్చి దిద్దిన హంస వాహనంపై స్వామి వార్లను, ఇతర దేవత మూర్తులు ఉత్సవ విగ్రహాలు ఏర్పాటు చేశారు. చెరువు గట్టుపై కోటి దీపాలు వెలిగించారు. స్వామి వార్లని తెప్పపై ఊరేగించారు.



ఆలయ అర్చకులు అయినవిల్లి సుబ్రహ్మణ్య శర్మ, అయినవిల్లి సోమనాథ్ శర్మ, ఖండవల్లి పవన్ తదితరులు విశేష పూజలు నిర్వహించారు. మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున బాణాసంచా కాల్చరు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మెన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, కమిషనర్ టివి రంగా రావు, మాజీ వైస్ చైర్మన్ గడి సత్యవతి, కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బిక్కిన కృష్ణార్జున చౌదరి, వైస్ చైర్మన్ లు పిల్లి గణేష్, వేగుళ్ళ నారయ్య బాబు, కౌన్సిలర్ కాసిన కాశీ విశ్వనాథం, శ్రీ సీత రామక్షేత్రం నిర్వాహకులు మల్లిపుడి గణేష్, బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ, జన సేన టౌన్ అధ్యక్షులు నామాల చంద్రరావు, నల్లమిల్లి విర్రెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. టౌన్ ఎస్ ఐ హరి కోటి శాస్త్రి పోలీసులు బందోబస్తు నిర్వహించారు

## హలో మాదిగ...ఛలో రాజమహేంద్రవరం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

### మందకృష్ణ మాదిగ అధికారి ప్రతినిధి నేదునూరి రాజేష్ మాదిగ

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** హలో మాదిగ చలో రాజమహేంద్రవరం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మంద కృష్ణ అధికారి ప్రతినిధి నేదునూరి రాజేష్ మాదిగ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన రాయవరం దళితవాడలో గ్రామ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగకు ఘనంగా స్వాగతిస్తూ కరపత్రాన్ని విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందకృష్ణ అధికార ప్రతినిధి రాజేష్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర జనాభాలో 10 శాతం, తెలంగాణ రాష్ట్ర జనాభాలో 16 శాతం మాదిగలున్నారని,విద్యా ఉద్యోగ రంగాలలో తమ వాటా కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం.ఆర్.పి.ఎస్) ని మంద కృష్ణ మాదిగ స్థాపించాడు. జాంబవ పురాణం ప్రకారం మాదిగలు మొదటి వారు, మొదటి రాజులు అని జాంబపురాణంలో చెప్పబడిందన్నారు. మాదిగ కులం చారిత్ర పరంగా అట్టడుగుస్థాయిలోనికి అణచివేయబడిందని, ప్రస్తుతం వారి సాంఘిక ఆర్థిక స్థితి షెడ్యూల్డ్ కులంగా వర్గీకరణ ప్రభావంవల్ల మెరుగుపడింది.దళిత ఉద్యమకారుడు లెల్లే సురేశ్ ఈ కులం గురించి 2004లో తీసిన డాక్యుమెంటరీ చిత్రం మహాదిగ విమర్శనాత్మకంగా ప్రశంసలు పొందిందని ఈ సందర్భంగా తెలియజేసారు. 1994లో మంద కృష్ణ మాదిగ మరియు దండు వీరయ్య మాదిగ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించి, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలోని అన్ని రాజ్యాంగ కులాలకు రాష్ట్ర కేటాయింపులను సమానంగా పంపిణీ చేసేలా ఎస్సీ రిజర్వేషన్ కోటాను వర్గీకరించాలని డిమాండ్ చేశారన్నారు. దాని డిమాండ్ల కోసం వివిధ రాజకీయ పార్టీలతో నిమగ్నమై,మద్దతు మరియు విమర్శలు రెండింటినీ ఆకర్షించిందని వివరించారు. అనంతరం ఎమ్ ఆర్ పి ఎస్ వ్యస్థాపకఅధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రం తో ముద్రించిన అన్న వస్తున్నాడు బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఎడ్యుకేషన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డోకుబుర్ర రాజబాబు మాదిగ, మాదిగ లాయర్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు దూలి జయ రాజు మాదిగ,బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క శేషు మాదిగ,కార్యదర్శులు దార్ల సతీష్ కుమార్ మాదిగ,లంకా చందు మాదిగ,రాయవరం మండలం నాయుకులు చంద్రమళ్ళ సంజీవ్ రాజు మాదిగ,లంక శ్రీను మాదిగ,దొండపాటి లక్ష్మణ రావు మాదిగ,గ్రామ సర్పంచ్ చంద్రమళ్ళ రామకృష్ణ మాదిగ,రాయవరం మండలం గ్రామ కమిటీ సభ్యులు, యువ చైతన్య సభ్యులు సంఖ్యలో పాల్గొన్నారు.






## పిఈటి మృతితో స్కూల్లో విద్యార్థులు
# తీవ్ర మనస్థాపానికి గురైన తోటి ఉపాధ్యాయులు

**- అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం**

**రాజవొమ్మంగి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజవొమ్మంగి ఏజెన్సీ ప్రాంతమైన రాజవొమ్మంగి స్థానిక జడ్పీ హైస్కూల్లో పిఈటిగా పనిచేస్తున్న నాగరాజు బుధవారం ఉదయం అనారోగ్యం కారణంగా మృతి చెందారని స్కూల్ హెచ్ ఎం గోపాలకృష్ణ తెలిపారు. నాగరాజు మృతి పై విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలతో ఎంతో సాన్నిహితంగా ఉండేవారని అలాంటి ఆయన అకస్మాత్తుగా చనిపోవడం నేను చేసుకున్న దురదృష్టమని పిల్లలు కన్నీటితో ఆవేదన వ్యక్తం చేశారు. మాస్టారు మీరు ఏ లోకానున్న మీ ఆత్మకు శాంతి కలగాలని విద్యార్థులందరూ దేవుని ప్రార్థిస్తూ కన్నీటి పరవంతవయ్యారు.




## వరద భాదితుల సహాయార్థం
# ఓ.ఎన్.జీ.సీ రూ.15 లక్షల విరాళం..

**కాకినాడ కలెక్టరేట్ , విశ్వం వాయిస్ న్యూస్:** ఇటీవల సంభవించిన వరదల కారణంగా ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగిన బాధితుల సహాయార్థం రూ.15 లక్షల విరాళాన్ని ఓఎన్జిసి రెడ్ క్రాస్ సంస్థ ద్వారా ప్రకటించారు. సదరు విరాళాన్ని ఈరోజు ఓఎన్ జీసీ , ఈఓఏ , కాకినాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనుపమ్ సక్సేన , సీనియర్ హెచ్ ఆర్ ఎగ్జిక్యూటివ్ అన్వర్ షాదాబ్, రెడ్ క్రాస్ చైర్మన్ వై డి రామా రావు తో కలిసి కలెక్టర్ .షాన్ మోహన్ సగిలి కి అందచేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ సామజిక బాధ్యత తో వరద బాధితుల సహాయార్థం విరాళాన్ని అందించడానికి రెడ్ క్రాస్ వంటి సంస్థ తో కలిసి ముందుకు వచ్చి నందుకు ఓఎన్జిసి అధికారులకు, రెడ్ క్రాస్ చైర్మన్ కు కృత్ఞతలు తెలియచేసారు.


విశ్వంవాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

కాకినాడ జిల్లా ఎడిషన్

గురువారం 14/నవంబర్/2024
www.viswamvoice.com






# ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షునిగా మోర్త అప్పారావు

- నా జాతి కోసం నా జీవిత పోరాటం నా జీవితం
- నా జాతికి అంకితం : ఎస్ ఆర్ జిల్లా అధ్యక్షుడు మోర్త చిన్న బుజ్జి
- అల్లూరి సీతారామరాజు జిల్లాలో రంపచోడవరం నియోజకవర్గం



**రాజవొమ్మంగి, విశ్వం వాయిస్ న్యూస్:** రాజవొమ్మంగి మండల పరిధిలో ఉన్నటువంటి యావన్మంది మాదిగలు కలసి రాజవొమ్మంగి మండల కేంద్రమైన రాజవొమ్మంగిలో ఎమ్మార్పీఎస్ జిల్లా స్థాయి కార్యవర్గ సమావేశం. నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉత్తరాంధ్ర కోస్తా జిల్లాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు శ్రీ ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఏజెన్సీలోని మాదిగలకు ఏ ప్రభుత్వం వచ్చినా న్యాయం జరగటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగ జాతి అందించే దిశగా అడుగులు వేసి ముందుకు వెళ్లారు అని ఆయన అన్నారు. ఇదే సమయంలో అల్లూరి జిల్లాలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ అల్లూరి సీతారామరాజు జిల్లాకు జిల్లా అధ్యక్షులుగా మోర్త బుజ్జి బాబు ను నియమించారు. నిడమర్తి చిన్న బాబును రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. మండల కన్వీనర్గా పెద్ద నూకరాజును నియ మించారు. ఈ కార్యక్రమానికి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ మీటింగ్‌కు మాదిగ పెద్దలు బోడపాటి కామరాజు, గుండెపల్లి జీవరత్నం, పిల్లి కిరణ్, అయినవిల్లి తాతారావు, కోరుబిల్లి నూకరాజు, పెదపూడి లోవరాజు, మోర్త శ్రీను పాల్గొన్నారు.

## జి.జి.హెచ్.లో సెక్యూరిటీ గార్డ్స్‌కు
# ఈఎస్ఐ కార్డులు, బకాయి పిఎఫ్‌లు చెల్లించాలి

**- ప్రభుత్వ సామాన్య ఆస్పత్రిలో పార్కింగ్‌కు స్థలం కేటాయించాలి**


**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్ట్ అండ్ సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కార్యవర్గ సమావేశం యూనియన్ అధ్యక్షులు కే రామయ్య అధ్యక్షతన బుధవారం మధ్యాహ్నం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ కాకినాడ బ్రాంచ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే. మోహన్ రావు, బి స్వామి బాబులు హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కు తక్షణమే ఈఎస్ఐ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, పిఎఫ్ పాత బకాయిలు , బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలని, సెక్యూరిటీ కార్మికులకు జీవోలు ప్రకారంగా జీతాలు అమలు చేయాలని ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ సామాన్య ఆస్పత్రి ప్రత్యేక అధికారైన జిల్లా కలెక్టర్ గారు, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని బైక్ పార్కింగ్‌కు స్థలం



ఏర్పాటు చేయాలని, గత ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నపించుకున్న పట్టించుకోలేదని, పార్కింగ్ స్థానం లేనందున సెక్యూరిటీ గార్డ్స్ దాడులు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు స్వామి బాబు, ఏ సమస్య వచ్చిన సామరస్యంగా పరిష్కరించుకుంటామని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పెండింగ్ లో ఉన్న పరికరాల విషయంపై సూపర్డెంట్ గారి దృష్టికి తీసుకెళ్లామని వారన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి అనిల్, జాన్ బాబు, మధు, శ్రీదేవి, రమణమ్మ, వెంకటేష్, భాగ్యలక్ష్మి, అప్పన్న, రాము, లోవ, పెంకె పద్మావతి, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజ రాజేశ్వరి దేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామిని
# దర్శించుకున్న మురళీ కృష్ణంరాజు

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామిని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత ముదునూరి మురళీకృష్ణంరాజు దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు మురళీ కృష్ణంరాజును సాదరంగా ఆహ్వానించారు.ఆలయం వద్ద నిర్వహిస్తున్న తృతీయ సప్తాహ మహోత్సవాన్ని మురళీ కృష్ణంరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన ద్వారా మనిషికి ప్రశాంతత ఏర్పడుతుందని,



మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ దైవ భక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వల బాబులు, దొరబాబు, నానిపల్లి చంటిబాబు, కోలా తాతబాబు, బొల్లు తాతీలు, శివ తదితరులు పాల్గొన్నారు.

## లింగంపర్తిలో
# ద్వాదశ జ్యోతిర్లింగాల విగ్రహాలు ప్రతిష్ట





**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం:మండలం లింగంపర్తి గ్రామంలో శ్రీ పార్వతీ భోగేశ్వర స్వామివారి ఆలయంలో ద్వాదశి జ్యోతిర్లింగాలను శ్రీ వివేకానంద సేవా సమితి సభ్యులు,శ్రీ లలితా మాతృమూర్తుల ఆధ్వర్యంలో ప్రతిష్టించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక మాసంలో ద్వాదశి జ్యోతిర్లింగాలను ప్రతిష్టించడం చాలా సంతోషంగా ఆ పరమశివుని ఆశీస్సులు వల్లే జ్యోతిర్లింగాలను ప్రతిష్టించగలిగామని వారు అన్నారు.అంతేకాకుండా జ్యోతిర్లింగాలకు మంగళ వారం హెూమాలు ప్రత్యేక అభిషేకాలు రుద్రాభిషేకం నిర్వహించి జ్యోతిర్లింగాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టించడం జరిగిందని వారు అన్నారు. లలిత మాతృమూర్తుల ఆధ్వర్యంలో అనేక అత్యంత భక్తి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ ద్వాదశ జ్యోతిర్లింగాల కార్యక్రమంలో మైరాల నాగేశ్వరరావు, పద్మనాభం, పంపన సూరిబాబు,శివ ప్రసాద్,పాబోలు దేవి,పెచ్చేటి కృష్ణ, లింగంపర్తి శ్రీ లలిత మాతృమూర్తి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం..

- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన కో ఆర్డినేటర్ 'పిల్లి'
- రూరల్లో 28వేలు దాటిన సభ్యత్వాలు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం 100 రూపాయలు చెల్లించి తీసుకుంటే 5 లక్షల ప్రమాద బీమా, పిల్లల చదువుకి ఆర్థిక సాయం, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు వంటి ప్రయోజనాలు కల్పించనున్నారని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలోని కరప, కాకినాడ రూరల్ మండలాల్లో కరప, వాకాడ, వేళంగి, తురంగి, ఉప్పలంక, హార్బర్ పేట తదితర గ్రామాల్లో కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మి తమ శ్రేణులతో టీడీపీ సభ్యత్వ నమోదు చేపట్టారు.ఈ సందర్భంగా వాకలపూడి హార్బర్ పేట లో రూ.20వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత పాలిక వెంకటేష్ కుటుంబ సభ్యులకు కో ఆర్డినేటర్ పిల్లి సత్య నారాయణమూర్తి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పేదప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. నిధులు లేకపోయినా ఆపదలో ఉన్న ఏ ఒక్క కుటుంబం బాధ పడకూడదన్న సదుద్దేశంతో తమ విజ్ఞప్తి మేరకు బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రిలీఫ్ పొందగోరు వారు గతంలో ఎవరైనా హాస్పిటల్‌లో చేరి వైద్య పొందిన వారు సంబంధిత హాస్పిటల్ నుండి రోగి వైద్యానికి సంబందించిన దరఖాస్తుతో పాటుగా బిల్లులు తమకు అందజేసినచో వారికి సీఎం సహాయ నిధికి పంపించి వారిని ప్రభుత్వం ద్వారా ఆదుకోవడం జరుగుతుందని, ఆసుపత్రిలో చికిత్స పొందేముందుగా ఎల్ఓసి ద్వారా సీఎం కార్యాలయం నుండి అనుమతి తెచ్చుకుంటే పూర్తి వైద్యానికి అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని దానిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ప్రజలంతా ముఖ్య మంత్రి చంద్రబాబు పాలనను స్వాగతిస్తున్నారని, ఇది మంచి ప్రభుత్వం అని నమ్మడం వలనే నియోజక వర్గంలో 28వేలకు పైగా సభ్యత్వాలు చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## పార్టీ కోసం కష్టపడిన వారికి తెలుగుదేశం ఎప్పుడు మంచి స్థానం కల్పిస్తుంది: డా.చప్పిడి



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్న విడుదల చేసిన శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ల జాబితాలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పాయకరావుపేట నియోజక వర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావును ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించడం పట్ల ఆయన సన్నిహితులు అభిమానులు కూటమి ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మొదటినుంచి ఒక క్రమశిక్షణ కలిగిన పార్టీ అని పార్టీ కోసం కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించడంలో పార్టీ ఎన్నడు ముందుంటుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్య, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, పెద్దలు యనమల రామకృష్ణుడు, పెద్దాపురం నియోజకవర్గం శాసనసభ్యులు చినరాజప్ప, జిల్లా అధ్యక్షులు జ్యోతులనవీన్, కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు పంతం నానాజీ, కాకినాడ సిటీ నియోజకవర్గం శాసనసభ్యులు వనమాడి కొండబాబు శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు లకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# వ్యాపారస్తులకు ఓఎన్‌డీసీ ఓ వరం

**- అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్..**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** డిపార్టుమెంటు ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఓపెన్ నెట్ వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్‌లో ప్రతి వర్తకుడు చేరి, డిజిటల్ వ్యాపార కార్యక్రమాలు సులువుగా నిర్వహించుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ సూచించారు. ఓపెన్ నెట్ వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్(ఓఎన్‌డీసీ)పై కాకినాడ నగరంలోని మర్చంట్ అసోసియేషన్ సభ్యులు, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులతో బుధవారం మెప్మా ఆధ్వర్యంలో స్మార్ట్ సిటీ కార్యాలయంలో జరిగిన గూగుల్ వర్చువల్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీలో స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులు కూడా ఈ డిజిటల్ కామర్స్ ఆన్లైన్ నెట్ వర్క్ ద్వారా మార్కెట్ చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. ఫ్లిప్ కార్ట్, పేటీఎం, అమెజోన్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మేటా సంస్థలతో అనుసంధానించబడి హెల్త్ కేర్ ప్రొడక్ట్ నుంచి ఫిన్ టెక్, అగ్రి బిజినెస్ కర్యకలాపాలు ఓఎన్‌డీసీ ద్వారా నిర్వహిస్తున్నారన్నారు.

ఈ ఓన్‌డీసీ నెట్ వర్క్‌ను రాష్ట్రంలో మెప్మా ఆధ్వర్యంలోని వివిధ నగరపాలక సంస్థలలో అభివృద్ధి పరిచి చిన్న, మధ్య తరహా ఉత్పత్తి, అమ్మకందారులు, కొనుగోలుదారులకు ఆదాయం పెంచాలనే ఉద్దేశంతో ఈ వర్చువల్ మీటింగ్ నిర్వహించామన్నారు. నగరంలో ఉన్న ప్రతి ఒక్క వర్తకుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ బి.ప్రియంవద, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, టీపీఆర్వో శైలజ, సీఎంఎం వెంకట్రాజు, మార్కెటింగ్ టీఈ మంగాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్చంట్ అసోసియేషన్, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులకు ఓఎన్‌డీసీ, మై స్టోర్ యాప్ కోఆర్డినేటర్ బ్లెస్సీ, ఎస్ఎంసీ ఎన్ఎన్ఆర్ శ్రీనివాస్, డీఎంసీ మహాలక్ష్మిలు ఓఎన్‌డీసీపై శిక్షణ ఇచ్చారు.

# యర్రవరంలో శ్రీ ప్రసన్నాంజనేయ ఆలయం వద్ద భారీ అన్న సమారాధన

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయ ఆలయం వద్ద గ్రామ నాయకులు బస్సా ప్రసాద్,మైరాల కనకరావు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి అన్న ప్రసాదాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వితరణ చేపట్టారు.భక్తులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న సంతర్పణలో తమ వంతు సేవలందించారు. అయ్యప్ప భక్తులకు,స్వామి భక్తులకు ప్రత్యేక కౌంటర్లలో భక్తి శ్రద్ధలతో అన్న ప్రసాదాన్ని



అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీరుకొండ సత్యనారాయణ, టీడీపీ నాయకులు జ్యోతుల పెదబాబు,బొదిరెడ్డి గోపీ, మూది నారాయణ స్వామి, జిగటాపు సూరిబాబు, ఎన్డిఏ కూటమి నాయకులు అధిక సంఖ్యలో పలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

**దేవిపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎన్నికల ముందు గ్రామ వాలంటీర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. ఆదివాసీ డిమాండ్. ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గ్రామ వాలంటీర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి గ్రామ వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ...ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు గ్రామ,వార్డు వాలంటీర్లకు పదివేల రూపాయలు గౌరవ వేతనం ఇచ్చి మరల విధులలోకి తీసుకుంటామని ఇచ్చిన హామీ ప్రకారం గ్రామ,వార్డు వాలంటీర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ వార్డు వాలంటీర్లకు ఈ రాష్ట్ర ప్రభుత్వం విధుల్లోకి తీసుకింటారని ఎన్నో ఆశలతో ఎదురుచూసి చేసేది ఏమిలేక హైదరాబాద్, విజయవాడ, రాజమహేంద్రవరం, కాకినాడ మొదలైన మైదాన ప్రాంతాలలో రోజు వారి కారు చౌక కూలీలుగా వెళ్లి అక్కడ అనేక మానసిక ఇబ్బందులు పడుతూ అనారోగ్యం కొనితెచ్చుకుంటున్నరన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,ఆదివాసీ జేఏసీ దేవీ పట్నం మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



## కడెలియ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అన్నసమర్పణ

**దేవరపల్లి, విశ్వం వాయిస్ న్యూస్:** దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో దేవరపల్లి జైకిసాన్ వృద్ధాశ్రమంలో దేవరపల్లి గ్రామం కొడమంచిలి కడెలియ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్న సమర్పణ కార్యక్ర మాన్ని నిర్వ హించారు. ఈ సేవాకార్యక్రమాన్ని అర్.ఎం.పీ వైద్యులు వెంకటేశ్వరావు వారి కుటుంబ సభ్యులు, కొడమంచిలి కడెలియ కుటుంబ సభ్యులు, టీడీపి నాయకులు మెరుపో వెంకట్రావు వృద్ధులకు ము ఖ్య ఆధి తులు చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమాల్లో దేవోక్తి చి డిపి సోషల్ సర్వీస్ టీమ్ సభ్యులు ప్రత్తిపాటి అబెడ్నెగో, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి చీఫ్ విప్,విప్ లకు ప్రముఖుల శుభాకాంక్షలు






**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర శాసనమండలి చీఫ్ విప్ గా ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, విప్ లుగా ఎమ్మెల్సీలు పిడుగు హరి ప్రసాద్,వేపాడ చిరంజీవి రావు, కంచర్ల శ్రీకాంత్ లకు పలువురు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ నలుగురు తొలిసారిగా చీఫ్ విప్, విప్ లుగా ఎన్నికకావడం,ఆనంద దాయకమని ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ 320ఎ గవర్నర్ డాక్టర్ డి.కోటేశ్వరరావు, డాక్టర్ జి.మహేంద్రకుమార్, సి. హెచ్ గోపాలకృష్ణ, డాక్టర్ జ్యోతి, పి.స్వరూపారాణి,జయశ్రీ, డాక్టర్ హిప్నో పద్మా కమలా కర్ ఒక సంయుక్త ప్రకటనలో అభినందనలు తెలిపారు.వారు భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.





# ప్రభుత్వ పథకాల పేరుతో సైబర్ నేరగాళ్లు వల






- సైబర్ మోసగాళ్ల నుంచి వచ్చే మెసేజ్లకు, ఫోన్ కాల్స్ కు స్పందించవద్దు
- లేనిపోని అత్యాశలకు పోయి డబ్బులు పోగొట్టుకోవద్దు... తస్మాత్ జాగ్రత్త.
- జిల్లా ఎస్పీ డి. నరసింహకిషోర్




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సైబర్ నేరగాళ్ల ఆగడాలు ఏమాత్రం తగ్గడం లేదు. సాధారణ ప్రజల నుంచి అధికారుల వరకు ఎవరినీ వదిలిపెట్టడం లేదు. తాజాగా ప్రభుత్వ పథకాల పేరుతో సైబర్ నేరగాళ్లు ఫోన్లు చేసి డబ్బులు ఆశ చూపి, తాము అమరావతి నుంచి కాల్ చేస్తున్నామని నమ్మించి బ్యాంకు ఖాతాలోని డబ్బులు మొత్తం కాజేస్తున్నారనీ తస్మాత్ జాగ్రత్తగా ఉండాలి అని ఎస్పీ నరసింహకిషోర్ ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పెరుగుతున్న ఈ సైబరు యుగంలో సైబర్ నేరాలపై అవగాహన ముఖ్యమని అన్నారు. వ్యక్తిగత గోప్య సమాచారం, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు వంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికి షేర్ చేయడం గాని, సైబర్ నేరగాళ్ల నుంచి వచ్చే కాల్స్ కు గాని, మెసేజ్లకు గాని స్పందించరాదని, అపరిచిత వ్యక్తులను నమ్మి ఆన్లైన్లో డబ్బులు పంపించడం చెయ్యరాదని హెచ్చరించారు.

ప్రతి ఒక్కరు తమ యొక్క వ్యక్తి గత వివరాలు గోప్యంగా ఉంచినప్పుడు మాత్రమే, సైబరు దాడులు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని సూచించారు.

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో జిల్లా సైబర్ సెల్ అధికారుల ద్వారా జిల్లా అం తట ప్రజలకు, విద్యార్థులకు విరివిగా అవగాహన కార్యక్రమాలు ప్రతిరోజు నిర్వ హిస్తున్నామని అన్నారు.

## నటి శ్రీరెడ్డిపై టిడిపి రూరల్ మహిళలు బొమ్మూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** నటి శ్రీరెడ్డిపై టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి మజ్జి పద్మావతి బొమ్మూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్,హెూం మంత్రి అనితలపై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేశారంటే ఆమె మండిపడ్డారు. పద్మావతి మాట్లాడుతూ గత ఐదు ఏళ్ళు వైసిపి ప్రభుత్వం అండదండలతో సోషల్ మీడియాలో చెప్పరాని వ్యాఖ్యలతో మా నాయకులపై చేశారన్నారు. 14 ఏళ్ల రాష్ట్ర ముఖ్య మంత్రిగా చేసిన చంద్రబాబును ఐదేళ్లపాటు అనేక విధాలుగా శ్రీరెడ్డి దూషించి నందుకు ఆమె పై తగు చర్యలు తీసుకోవాలని బొమ్మూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన అనంతరం బొమ్మూరు సిఐ శ్రీరెడ్డి పై సెక్షన్ 196,353, 79 బి ఎస్ ఎన్ ,67 సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసినట్లుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలిపారని,శ్రీరెడ్డి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర మహిళలందరూ కోరుకుంతున్నం, సోషల్ మీడియా వేదికగా రాజకీయ నాయకులనే కాకుండా వారి కుటుంబ సభ్యులను కూడా సోషల్ మీడియాతో లాగడం నీచమైన చర్య,స్త్రీ జాతి నుండి శ్రీరెడ్డిని వెలివేస్తున్నామని, రాష్ట్రంలో ఇంకా ఎవరూ కూడా సోషల్ మీడియా వేదికగా రాజకీయ నాయకులను వారి కుటుంబ సభ్యులను అణిచిత వ్యాఖ్యలు చేయకుండా ఉండేందుకే ఈ కంప్లైంట్ ఇస్తున్నట్లుగా పద్మ తెలిపారు.

## గ్రామ వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

**ఎన్నికల ముందు గ్రామ వాలంటీర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి**

**ఆదివాసి జేఏసీ డిమాండ్.**



**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎన్నికల ముందు రాష్ట్ర సిఎం చంద్రబాబునాయుడు గ్రామ వాలంటీర్లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి గ్రామ వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. తెల్లం శేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు గ్రామ,వార్డు వాలంటీర్లకు పదివేల రూపాయలు గౌరవ వేతనం ఇచ్చి మరల విధులలోకి తీసుకుంటా మని ఇచ్చిన హామీ ప్రకారం గ్రామ,వార్డు వాలంటీర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.గ్రామ వార్డు వాలంటీర్లకు ఈ రాష్ట్ర ప్రభుత్వం విధుల్లోకి తీసుకొంటారని ఎన్నో ఆశలతో ఎదురుచూసి చేసేది ఏమిలేక హైదరాబాద్, విజయ వాడ, రాజ మహేంద్రవరం, కాకినాడ మొదలైన మైదాన ప్రాంతాలలో రోజు వారి కారుచౌక కూలీలుగా వెళ్లి అక్కడ అనేక మానసిక ఇబ్బందులు పడుతూ అనారోగ్యం కొనితెచ్చుకుంటున్నరన్నారు.కొంత మంది మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రోజు వారి కూలీలుగా మారారన్నారు.మరి కొంత మంది ఏ ఉపాధి లేక దుర్భర జీవితం గడుపుతున్నరన్నారు.ఇప్పటికైనా ఉమ్మడి కూటమి ప్రభుత్వ చంద్రబాబు ఎన్నికల ముందు గ్రామవార్డు వాలంటీర్లకు పదివేల రూపాయలు గౌరవ వేతనం ఇచ్చి మరల తీసుకుంటానన్న హామీ అమలు చేసి గ్రామ వార్డు వాలంటీర్లకు విధుల్లోకి తీసుకొని ఉద్యోగ భద్రత కల్పించాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,ఆదివాసీ జేఏసీ దేవీ పట్నం మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీ పబ్లిక్ లైబ్రరీ ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక శ్రీ కందుకూరి వీరేశలింగం పుర మందిరం ( టౌన్ హాల్ ) లో ది14-11-24 నుండి 20-11-24 వరకు 57 జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి ఆకుల వీర్రాజు ఒక ప్రకటనలు తెలియజేశారు. 14వతేదీ ఉదయం 10 గంటలకు డ్రాయింగ్ పోటీలు,15న వ్యాసరచన, 16 టేబుల్ టెన్నిస్, 17న వ్యాసరచన,టేబుల్ టెన్నిస్, 18 చదరంగం,19 క్యారమ్స్ పోటీలు జరుగును.ఈ పోటీలు జూనియర్స్, సీనియర్స్ బాలు, బాలికలు విభాగాలుగా నిర్వహించబడును అని 20వ తేదీ సాయంత్రం గం: 5:30ని: వి ఎల్ పురం కల్చరల్ అసోసియేషన్ వారిచే, నరవ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో శ్రీ కందుకూరి వీరేశలింగం జీవిత చరిత్ర నాటిక ప్రదర్శిం చబడును అనంతరం వారం రోజుల పాటు జరిగిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు సర్టిఫికెట్లు ప్రధానం చేయబడును అని , 14వ తేదీ నుండి వారం రోజులపాటు మాదేటి రాజాజీ ఆర్ట్స్ అకాడమీ వారిచే అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర చాయా చిత్రపటాల ప్రదర్శన మరియు కాశి నారాయణమూర్తి చే చిత్రించిన చిత్రపటాలు ప్రదర్శించబడునని కార్యదర్శి ఆకుల వీర్రాజు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి 14వ తేదీ ఉదయం నగర శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేస్తారు ఆయన తెలియజేశారు.

## ఆవ భూముల స్కాంపై..

# సిఐడి దర్యాప్తు జరిపించాలి!

**ప్రభుత్వ ధనాన్ని లూటీ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి**

**గత వైసిపి ప్రభుత్వం అవినీతికి ఆవ భూముల కుంభకోణం,ఒక నిదర్శనం**

**వైసీపీ ప్రభుత్వంలో అన్యాయానికి గురైన ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు న్యాయం చేయాలి**

**అసెంబ్లీలో రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ**

**నామీద కూడా కేసు పెట్టారు.. స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన తూర్పుగోదావరి జిల్లా రాజనగరం నియోజకవర్గం కోరుకొండ మండలంలోని ఆవ భూముల కుంభకోణంపై సిఐడితో దర్యాప్తు చేయించాలని రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడారు. పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో గత వైసిపి ప్రభుత్వం చేసిన అవినీతిని..భారీ కుంభకోణాన్ని ప్రభుత్వం దృష్టికి మరో మారు తీసుకువచ్చారు. సుమారు 596 ఎకరాల ఆవ భూములను పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో అప్పటి ప్రభుత్వం సేకరించిందన్నారు. మానవ నివాసానికి ఏమాత్రం యోగ్యంగా లేని..కనీసం ఎకరం 10 లక్షలు కూడా చేయని భూములను 45 లక్షల రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన విషయాన్ని ఉద్ఘాటించారు. మొత్తం 596 ఎకరాల గాను 384 ఎకరాలకు ప్రభుత్వం ఎకరం 45 లక్షలు చొప్పున చెల్లింపులు కూడా చేసిందన్నారు. కోట్లాది రూపాయలను ఆవ భూముల పేరుతో అప్పటి ప్రజాప్రతినిధులు, ప్రభుత్వంలోని పెద్దలు దోచుకున్నారని వివరించారు. ఈ ఆవ భూముల కుంభకోణంపై ప్రభుత్వం సిఐడితో విచారణ చేయిం చాలని .. ఎవరైతే అవినీతికి పాల్పడ్డారు వారందరి పైన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి శిక్షించాలని పేర్కొన్నారు.అలాగే గత వైసిపి ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు అయితే ఇచ్చింది గాని .. అవి ఎక్కడ ఉన్నాయో ఎవరికీ తెలియని పరిస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులు ఇల్లు ఎక్కడ కట్టుకోవాలో తెలియక అయోమయంలో కొట్టుమిట్టాడు తున్నాంన్నారు. అటువంటి లబ్ధిదారులందరికీ న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. టిడిపి జనసేన బిజెపి కూటమికి చెందిన సానుభూతి పరులకు ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా వైసిపి నాయకులు తీవ్రంగా ఇబ్బందులకు గురి చేశారన్నారు. వారందరికీ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆవ భూముల కుంభకోణంపై జనసేన నాయకుడు అడపా శ్రీనివాసు పోరాటం చేస్తే అక్రమ కేసులు బనాయించి రౌడీషీట్ తెరిచారన్నారు.

వీటన్నింటి పైన ప్రభుత్వం సమగ్రంగా సిఐడి సంస్థతో విచారణ చేయించి.. ప్రజాధనాన్ని లూటీ చేసిన వారిని న్యాయస్థానాల్లో నిలబెట్టాలని కోరారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాటలతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఏకీభవించారు.ఆవ భూముల గురించి తాను రాజమహేంద్రవరం వచ్చినప్పుడు తనపై కూడా కేసులు పెట్టారని గుర్తు చేసుకున్నారు.

## రైతులు ఆర్బికే ద్వారానే ధాన్యాన్ని విక్రయించండి : మల్లికార్జున రావు

**- ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**

**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రైతులు తాము పండించిన ధాన్యాన్ని ఆర్.బి.కె ద్వారా విక్రయించాలని తద్వారా దళారుల చేతిలో మోసపోకుండా ఉంటారని ఏడిఏ మల్లికార్జునరావు అన్నారు. బుధవారం శ్రీరంగపట్నం, రాఘవాపురం గ్రామాల్లో వ్యవసాయశాఖ అధికారులు, ఎన్డీఏ నాయకులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లికార్జున రావు మాట్లాడుతూ రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు కాకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా జిపిఎస్ సిస్టమ్ ఉన్న వాహనాల్లో 20 కిలోమీటర్ల లోపు తమకు నచ్చిన ధాన్యం మిల్లులకు విక్రయించుకోవచ్చు అన్నారు. ధాన్యం విక్రయించిన 48 గంటల్లో రైతులు ఖాతాల్లో నగదు జమ చేయబడుతుంద న్నారు. కామన్ వెరైటీ క్వింటాకి 2300 రూపాయలు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి తనకాల నాగేశ్వరరావు, సర్పంచ్ మద్దాల పెద్దమ్మజీ రమణ, వ్యవసాయశాఖ అధికారిణి గౌరీ దేవి, రామ తులసి, సునీత, రైతులు తదితరులు పాల్గొన్నారు.





## తెలుగుదేశం పార్టీ సర్పంచ్ గన్నెన బ్రహ్మాజీ మృతికి
# సంతాపం తెలిపిన సింగవరం సర్పంచ్

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**

తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం రాపాక తెలుగుదేశం పార్టీ గ్రామ సర్పంచ్ గన్నేన బ్రహ్మాజీరావు అనారోగ్యంతో మృతి చెందారు.

ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఆయన ముందుండి అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేసిన వ్యక్తిగా అందరి మనసులో ఆయన నిలిచిపోయారని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని సింగవరం గ్రామ సర్పంచ్ సంగాన చిన పోసియ్య ఆయన మృతికి సంతాపం తెలియజేశారు.

## నేడు పురుషోత్తపట్నం
# సచివాలయంలో ఎన్.పి.సి.ఐ క్యాంప్

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామ సచివాలయంలో నిర్వహించేటువంటి ఎన్పీసీఐ క్యాంపులో భాగంగా ప్రతి ఒక్కరూ వారి వారి ఆధార్ కార్డు మరియు సెల్ ను తప్పనిసరిగా తీసుకు రావాలి.

ఎవరికైతే ఇదివరకే ఇండియన్ పోస్ట్ పేమెంట్ కాతా ఉన్నట్లయితే వారికి ఎన్పీసీఐ లింక్ చేయబడును లేనిచో కొత్త ఖాతాని తెరిచి ఎన్ పి సి ఐ లింక్ చేయబడడం జరుగుతుంది. ఉదయం పురుషోత్తపట్నం సచివాలయం దగ్గరకు ప్రతి ఒక్కరు రావలసిందిగా పురుషోత్తపట్నం పోస్ట్మాస్టర్ కోరుచున్నారు.



## సీతానగరం పి హెచ్ సి లో న్యుమోనియా గురించి
# అవగాహన కార్యక్రమం




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతానగరం పీహెచ్సీలో డాక్టర్లు ఏవికి చైతన్య ,యేసు రాణి ఆధ్వర్యంలో నిమోనియా వ్యాధి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. న్యూమోనియా వ్యాధి శీతాకాలంలో ఎక్కువ మందికి వచ్చే శ్వాస కోసం వ్యాధి అని దీనివల్ల ఐదు సంవత్సరాల లోపు పిల్లలు, 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఇది ఎక్కువ ప్రమాదమని, పిల్లల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉన్న, ముక్కు నుండి ద్రవాలు కారుతున్న, విపరీతమైన దగ్గు వస్తున్న, డొక్కలు ఎగరేస్తున్న, తీవ్రంగా జ్వరం ఉన్న శరీరం నీలి రంగుకు మారుతున్న అశ్రద్ధ చేయకుండా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించాలని డాక్టర్ ఈ. యేసు రాణి తెలియజేశారు. చిన్నపిల్లలను చలిగాలి, దుమ్ము , పొగ, ఘాటు వాసనలకు దూరంగా ఉంచాల న్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచు కోవాలని, పిల్లలకు ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని, పౌష్టికాహారం ఇవ్వాలని, వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వేయాలని చెప్పారు. తద్వారా న్యూ మోనియా నుండి రక్షణ పొంద వచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ వైఎస్ రాయుడు, పి హెచ్ ఎన్ ఆదిలక్ష్మి, సూపర్వైజర్ లిజి, దైవ కృప, కె. సుధాకర్, ఎం ఎల్ హెచ్ పి లు జి. స్వరూప, ఎస్. నాగ దుర్గ, ఏ ఎన్ ఎం లు కృష్ణవేణి, పి మంగ, వరలక్ష్మి, ఎస్.కె మున్నిషా, సలీమా, రమణ, ప్రశాంతి, ఎం ఎల్ టి శిల్పా, హెల్త్ అసిస్టెంట్లు పి. సందీప్, బి. శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు దేవి, విజయ, రాణి, బేబీ, కుమారి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ధరలు, భారలు తగ్గించాలని ప్రజా పోరు
# నవంబర్ 14 న ధర్నా ను జయప్రదం చెయ్యండి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**




సిపిఎం ప్రజా పోరు నవంబర్ 14 న రాజమహేంద్రవరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా ను జయప్రదం చెయ్యాలని సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్ పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ దేశ వ్యాప్తంగా ప్రజాసమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ప్రజా పోరు కార్యక్రమాన్ని నగరం వివిధ వార్డులో ప్రచారం నిర్వహించారు. బుధవారం స్థానిక గోరక్షణపేటలో కరపత్రం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర అధికారం చేపట్టిన ప్రభుత్వాలు ఎన్నికల హామీల అమలు విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతు మెజారిటీ ప్రజలపైధరల బారాన్ని మోపుతున్నారని, ధరల స్థిరకరణ నిధిని ఏర్పాటు చేసి,ప్రజా పంపిణి ద్వారా 11రకాల నిత్యావసర సరుకులు అందించడం ద్వారా అధిక ధరలను నియంత్రించాలని అన్నారు. గత ప్రభుత్వం మాదిరి గానే గడిచిన కాలానికి చెలించిన విద్యుత్ ఛార్జిలకు మరలా సర్దు బాటు ఛార్జిల పేరుతో 16 వేల కోట్ల బారాన్ని రాష్ట్ర ప్రజలపై మోపడాన్ని తీవ్రంగా తప్పు బట్టరు. స్మార్ట్ మీటర్లు పెట్టె నిర్ణయాన్ని ఉపశమహరించు కోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు సురక్షిత త్రాగు నీరు అందించాలి. కాలం చెల్లిన డ్రైనేజి వ్యవస్థను ఆధునికరించాలని, రాజమండ్రి నగరంలొ పాడైన రోడ్లు వెయ్యాలని కోరారు. రాష్ట్రం, దేశంలో మహిళలకు రక్షణ లేదని, నిత్యం దాడులు, ఆగాయిత్యాలు నిత్య కృత్యంగా మారాయని వాటిని అరికట్టి, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఉచిత ఇసుక హామీని అమలుచేసి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామని అధికారంలోకి వచ్చినా ఆపనిలో చిత్త శుది లేదని అన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలలో ఖాళీలను భర్తీ చెయ్యాలని, అప్పటి వరకు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని కోరారు. కార్మికులు, చిరు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్స్ తో నవంబర్ 14 న రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ ఎదుట జరిగే ధర్నాకు ప్రజానీకం పాల్గొని జయప్రదం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.వి.ఎన్.పూర్ణిమ రాజు,పి.రామకృష్ణ, ఐ.సుబ్రహ్మణ్యం,వి.రాంబాబు, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## హైందవ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : కంబాల
### -ఉట్ల గ్రామంలో ఘనంగా వనసమరాధన



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉట్ల గ్రామంలో స్వయంబూగా వెలిసిన శ్రీ మల్లి కార్జున స్వామి ఆలయంవద్ద కార్తీక వనస మారాధనఘనంగా నిర్వహించారు. బుధవారం శ్రీ మల్లికార్జున స్వామిని దర్శిం చుకుని ఉసిరి చెట్టు వద్ద కంబాల ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం ఆటపో టీలను ప్రారం భించారు. ఆటల పోటీల్లో మహిళలు చిన్నారులు గ్రామస్థులు ఉత్సా హంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కంబాల మాట్లాడుతూ కార్తీక మాసం యొక్క విశిష్టత, ఉసిరి చెట్టు ప్రాముఖ్యతను గ్రామస్థులకు వివరించారు. ఉసిరికాయని ప్రతి ఒక్కరు భోజనాల్లో అలవాటు చేసుకోవాలని అన్నారు. హైందవ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. హిందూ ధర్మం యొక్క ప్రాముఖ్యత, కట్టు, బొట్టు విధానం సాంస్కృతి అలవాట్లు గురించి తెలుసుకో వాల్సిన అవస్యకత ఎంతైనా ఉందన్నారు. తనకు అన్ని మతాలు, కులాలు ఒకటేనని, ఎవరిని కూడా తాను విమర్శించన్నారు.

కొంత మంది దుర్మా ర్గులు భారత దేశాన్ని దోచుకోవడం కోసం, హిందూ ధర్మాన్ని నాశనం చేయడం కోసం ప్రయత్ని స్తున్నారని, హిందూ ధర్మం పరిరక్షణ కోసం రాబోయే కాలంలో ప్రతి గ్రామంలో ప్రజలకు వివరిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర,తామర్ల రాంబాబు, డాక్టర్ వల్లూరి జగన్నాధ రావు శర్మ, కట్టా నూకేశ్వర విజయ్ కళ్యాణ్,దాసరి తమన్న దొర, మట్టా మంగరాజు,సత్తి వెంకటరెడ్డి, ధర్మ రాజు, ఎంపీటీసీ సభ్యురాలు కుమారి,దేవిచౌక్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీల అభ్యున్నతే చంద్రబాబు లక్ష్యం
## మంత్రి ఎస్.సవిత

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్:**



వెనుకబడిన తరగతుల అభివృద్ధే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఇటీవల ఏపీ గౌడ వెల్ఫేర్ మరియు కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి ఎంపికైన విషయం విధితమే. బుధవారం తాడేపల్లి మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను గౌడ వెల్ఫేర్ మరియు కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నెరవేర్చుతానని, అవకాశమిచ్చిన సీఎం చంద్రబాబుకు, మంత్రి సవితకు వెంకట గురుమూర్తి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల అభివృద్ధే లక్ష్యంగా అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. బీసీలను అధికారంలో భాగస్వామ్యం చేశారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు బీసీల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారు. 2024-25 బడ్జెట్ లో రూ.39 వేల కోట్లకుపైగా నిధులను కేటాయించారన్నారు. జగన్ పాలనలో బీసీ కార్పొరేషన్ నిర్వీర్యమైందన్నారు. బీసీ సబ్ ప్లాన్ నిధులను వేరే పథకాలకు దారి మళ్లించి, బీసీలకు జగన్ తీవ్ర ద్రోహం చేశారన్నారు. సీఎం చంద్రబాబు రాకతో మరోసారి బీసీలకు మంచి రోజులు వచ్చాయన్నారు. బీసీలో అన్నికులాలకు మేలు కలిగేలా కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించారన్నారు. గౌడ సామాజిక వర్గానికి లబ్ధికలిగేలా ఎన్నో పథకాలు అమలు చేయనున్నామన్నారు. ప్రభుత్వ కార్యక్ర మాలను, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గౌడ కార్పొరేషన్ చైర్మన్ వెంకట గురుమూర్తికి సూచించారు. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రి సవితను గౌడ కార్పొరేషన్ చైర్మన్ వెంకట గురుమూర్తి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు : పోలీస్ కమిషనర్

**ఖమ్మం, విశ్వం వాయిస్ న్యూస్:**



ఖమ్మం కమిషనరేట్ పరిధిలో నవంబర్ 17 నుండి 18 వరకు జరిగే గ్రూప్-3 పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 BNSS యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. నవంబర్ 17 నుండి 18 వరకు 87 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే గ్రూప్-3 పరీక్షల సందర్భంగా నవంబర్ 17 ఉదయం 6:00 గంటల నుంచి నవంబర్ 18 సాయంత్రం 6:00 వరకు అంక్షాలు అమలులో ఉంటాయని, పరీక్ష కేంద్రాలకు 500 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని, ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహక రించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమ యంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.




## కత్రిన అంటే అంతు లేని అభిమానం !

ఒక నటిని పిచ్చిగా ఆరాధించడం...

ఆ నటి నుంచి ఊహించని తిరస్కరణ ఎదురైతే తనకు వ్యతిరేకంగా హేట్ క్లబ్ గ్రూప్ ప్రారంభించడం.. దానిలో తన గురించి చర్చించడం.. ఇలాంటి పిచ్చి పని ఎవరైనా చేసారా? అంటే..కచ్ఛితంగా యువహీరో అర్జున్ కపూర్ వైపే వేలెత్తి చూపించాలి. అతడు తన సహచరుడైన వరుణ్ ధావన్ తో కలిసి కత్రిన హేట్ క్లబ్ వాట్సాప్ గ్రూప్‌ని విజయవంతంగా రన్ చేసాడు. అందులో కత్రినపై ప్రేమ, అభిమానంతో కూడుకున్న హేట్‌ని ప్రచారం చేసాడు. నిజానికి కత్రినపై ఎందుకంత హేట్? అంటే అది కచ్ఛితంగా అంతు లేని అభిమానం అని అంగీకరించాడు అర్జున్. వివరాల్లోకి వెళితే.. రోహిత్ శెట్టి సింగం ఎగైన్‌లో విలన్‌గా నటించాడు అర్జున్ కపూర్. ఇటీవలే విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో అర్జున్ కపూర్ నటనకు ప్రేక్షకులతో పాటు విమర్శకులు ప్రశంసలు కురిపించారు. అర్జున్ కపూర్ నటన చూసి అతడి తండ్రి బోనీకపూర్ కూడా ఆశ్చర్యపోయాడు. తనయుడి నటనలో పరిణతిపై ప్రశంసలు కురిపించాడు. తాజా ఇంటర్వ్యూలో అర్జున్ కపూర్ తాను అమితంగా ఆరాధించే నటీనటుల గురించి ప్రస్థావించాడు. బాలీవుడ్ స్టార్లలో కత్రిన కైఫ్, హృతిక్ రోషన్ లపై తన అభిమానాన్ని దాచుకోలేదు. కత్రిన, హృతిక్ నటించిన సినిమాలను చూసి వారిని ఎంతగా ఆరాధించాడో కూడా అర్జున్ వెల్లడించాడు. అయితే ధావన్ తో కలిసి కత్రిన హేట్ క్లబ్ నడపడం వెనక కారణాన్ని అర్జున్ ఇలా వివరించాడు. కత్రిన తమకు ఎలాంటి ప్రాముఖ్యతను ఇవ్వకపోవడమే దీనికి కారణమని అన్నాడు. మేం ఒకప్పుడు కత్రినను ద్వేషించలేదు.. ఆ సమయంలో మాతో కత్రిన చాలా సూటిగా ఉండేదని బాధపడ్డాము. మాపై ప్రతిసారీ ఫైర్ అయ్యేది. కత్రిన మాకు ఎటువంటి ప్రాముఖ్యతను ఇవ్వలేదు అని అర్జున్ అన్నాడు. కానీ కత్రినను తాము ఎంతగా అభిమా నిస్తామో, ఆరాధిస్తామో కూడా అతడు తన మాటల్లో చెప్పు కొచ్చాడు. కత్రినా రేస్ మూవీ చేసిన ప్పుడు.. ముఖ్యంగా పాటల్లో కనిపించిన విధానం.. ప్రదర్శన, తనదైన శైలి మైమరిపించాయి.

సినీ వాయిస్ CINEMA





## మరింత కొత్తగా.. రానా అమెజాన్ షో

టాలీవుడ్ ఇండస్ట్రీలో టాలెంటెడ్ స్టార్స్‌లో ఒకరైన రానా అందరూ నడిచే దారిలో నడవడం లేదు. హీరోగా కొంత మార్కెట్ ఉన్నా కూడా ఏది పడితే అది చేయకుండా మనసుకు నచ్చితేనే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నాడు. ఇక హోస్ట్‌గా కూడా ఇప్పటికే అనేక షోలలో ఈవెంట్స్‌లో సత్తా చాటాడు. ఫిల్మ్ ఫేర్ అవార్డుల వేడుకలో రానా స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలుస్తున్న విషయం తెలిసిందే. అలాగే నెంబర్ వన్ యారీ అంటూ అప్పట్లో ఒక షో చేశాడు. అయితే మళ్ళీ చాలా కాలం తరువాత రానా ఒక స్పెషల్ సెలబ్రేటీ షో ద్వారా హడావుడి చేయబోతున్నాడు. తెలుగు సినిమా ప్రేక్షకుల కోసం ప్రైమ్ వీడియో నుండి మరొక ప్రత్యేకమైన షో రాబోతోంది. నవంబర్ 23 నుండి 'ది రానా దగ్గుబాటి షో' ప్రైమ్ వీడియోలో ప్రేక్షకులను అలరించనుంది. ఈ షో రానా స్పిరిట్ మీడియా బ్యానర్‌పై నిర్మితమైంది. ఎనిమిది ఎపిసోడ్‌ల సిరీస్‌లో టాలీవుడ్ ప్రముఖులు తన జీవితంలో వ్యక్తిగత క్షణాలను పంచుకోనున్నారు. దుల్కర్ సల్మాన్, నాగ చైతన్య, సిద్ధు జొన్నలగడ్డ, శ్రీలీల, నాని, ఎస్.ఎస్. రాజమౌళి, రామ్ గోపాల్ వర్మ వంటి టాప్ సెలబ్రిటీలు ఈ షోలో పాల్గొంటారు. సాధారణంగా టాక్ షోల్లో కనిపించే కార్యక్రమాలకు భిన్నంగా, ఈ షోలో నిజ జీవిత కథలు, ఆసక్తికరమైన ఆటలు, మనసుకు హత్తుకునే సంభాషణలు ఉంటాయని తెలుస్తోంది. రానా దగ్గుబాటి మిత్రులతో సరదాగా గడుపుతూ వారి జీవితంలోని ఇతర కోణాలను మన ముందుకు తీసుకురానున్నాడు. ప్రతి శనివారం కొత్త ఎపిసోడ్ విడుదలవుతుందని, ప్రపంచవ్యాప్తంగా 240 దేశాలలో అందుబాటులో ఉంటుందని ప్రైమ్ వీడియో ప్రకటించింది. ప్రైమ్ వీడియో ఇండియా ఒరిజినల్స్ అధిపతి నిఖిల్ మధోక్ మాట్లాడుతూ, "రానా సహజమైన చమత్కారంతో, నిజాయతీతో పర్సనల్ టచ్ ఇవ్వగలడని, ఈ షో ప్రేక్షకులను ఆకట్టుకుంటుందన్న నమ్మకముంది" అని పేర్కొన్నారు.

## టైటిలే కాదు...హీరో లుక్ షాకింగ్ సర్‌ప్రైజ్ !

బాలీవుడ్‌లో విక్కీ కౌశల్ సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతున్న హీరో. సరైన కథల్ని ఎంచుకుంటూ సీనియర్ హీరోల్నే తలదన్నుతున్నాడు. బ్యాడ్ న్యూజ్‌తో ఇటీవలే మరో సక్సెస్ ఖాతాలో వేసుకున్నాడు. ఏడాది ముగింపులో పీరియాడిక్ ఎంటర్ టైనర్ ఛావాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాలు సెట్స్ లో ఉండగానే కొత్త చిత్రాలకు అగ్రిమెంట్ చేసుకుంటున్నాడు. ఇటీవలే మడాక్ ఫిలింస్ అధినేత దినేష్ విజన్ తో మరో ఒప్పందం చేసుకున్నాడు. అమర్ కౌశిక్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఆ చిత్ర యూనిట్ ఊహించని సర్ ప్రైజ్ ఇచ్చింది. విక్కీ కౌశల్ న్యూ లుక్ సహా చిత్ర టైటిల్ ని రివీల్ చేసారు. టైటిల్ ప్రకటన న్యూలుక్ తో ఇది అతడి కెరీర్ లోనే భారీ బడ్జెట్ చిత్రంగా తెలుస్తోంది. ఈ త్రయంలో చిత్రానికి మహావతార్ అనే టైటిల్ ని ప్రకటించారు. అలాగే చిరంజీవి పరశరాముడి పాత్రలో విక్కీ కౌశల్ కనిపించనున్నాడు. దానికి సంబంధించిన ప్రీ లుక్ రిలీజ్ అయింది. లుక్ అదిరిపోయింది. విక్కీ కౌశల్ లుక్ ఆద్యంతం ఆ శివుడినే పోలింది.




### 104 వైద్య సేవలను పీహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ ద్వారా

## వైద్య సేవలు అందించాలి



**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** తమ డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కరప మండలం మెయిన్‌రోడ్‌లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన సందర్భంగా ఉద్యోగులు వేతనాలను సకాలంలో చెల్లించాలని.104 వైద్య సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 60 వేలు రూపాయల ఖర్చు తో నిర్వహించి ప్రజా ధనము వృధా కాకుండా చూడాలని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి.యఫ్ తిరిగి చెల్లించాలని 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలని డియస్సి ద్వారా నియమితులైనా సీనియర్ డ్రైవర్‌లను కాంట్రాక్టు లో పెట్టాలని ఉద్యోగులకు మెడికల్ ఇన్సూరెన్స్ చేయించాలని ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విధగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని 104ఉద్యోగులకు న్యాయం చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం త్రిమూర్తులు ఉప అధ్యక్షురాలు వి ఇందుమతి ఉద్యోగులుగా తదితరులు పాల్గొన్నారు

### 104 సిబ్బంది వేతనాలు సక్రమంగా చెల్లించాలి



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** 104 యూనియన్ సీఐటీయూ అనుబంధం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రామచంద్రపురంలో 104 వ్యవస్థను పీహెచ్సి ల ద్వారా నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలని, జి.7 వర్తింపచేయాలని ప్రతి నెల సక్రమంగా వేతనాలు చెల్లించాలని. ఇంతవరకు యాజమాన్యం నుండి రావలసిన పి ఎఫ్,ఈ ఎస్ ఐ మరియు ఇంక్రిమెంట్స్ అందరికీ అందజేయాలని.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 104 యూనియన్ అధ్యక్షులు పలివెల చంద్రశేఖర్ డ్రైవర్ శ్రీనివాసరావు ఈరోజు కార్యాచరణలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం అందజేయడం జరిగింది. తమ సమస్యలు పరిష్కరించి 104 ఉద్యోగులకు న్యాయం చేయాలనీ కూటమి ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

## కాకినాడలో కాసులు కొట్టేస్తున్న కేటుగాడు

- విద్యార్థులే టార్గెట్. పనిచేయని ఫోన్ నెంబర్లు 8341538156, 8688152923
- తీగ లాగితే డొంక కదిలే ఛాన్స్



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడలో విద్యార్థులనే టార్గెట్‌గా చేసుకొని వెలలో డబ్బులు కోటేస్తున్న నిమ్మకాయల సిదార్థ నాయుడు అనే వ్యక్తి. వివరాలు ఇలా వున్నాయి కాకినాడలో నిమ్మకాయల సిదార్థ నాయుడు అనే వ్యక్తి విద్యార్థులను టార్గెట్ చేసి డిగ్రీ,పీజీ మరియు ఇంగనీరింగ్ మొదలైన కోర్సులు ప్రవేట్ గా కటిస్తానని చెపుతూ, విద్యార్థులు బ్యాక్ లాగ్ సబ్యుట్ పరీక్షలు పాస్ చేస్తానని అనేక మంది దగ్గర అధిక సంఖ్యలో వేల లక్షలులో డబ్బులు కోటిస్తున్నట్టు సమాచారం.ఒక విద్యార్థి దగ్గర డబ్బులు తీసుకున్న దగ్గర నుండి ఫోన్ నెంబర్లు పని చేయకుండా 8341538156, 8688152923 పని చేయడం లేదని బాధితుల ఆందోళన చెందుతున్నారనుకుంటున్నారు అనే వార్తలు వినబడుతున్నాయి అనే సమాచారం. టార్గెట్ పూర్తి అయిన తరువాత దగ్గర నుండి కంటికి కనిపించకుండా కనీసం అడ్రస్ కూడా తెలియకుండా తిరుగుతున్నాడు అనుకుంటున్నారు. రాజమండ్రి,జంగారెడ్డిగూడెంలో పోలీస్ కేసులు నమోదు అయ్యాయి అని నిమ్మకాయల సిధార్థ నాయుడు బాధితులతో పలుమార్లు చెప్పినట్లు అనుకుంటున్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని,ఈ నిమ్మకాయల సిధార్థ నాయుడు మీద అధికారులు ఫోకస్ పెట్టాలని, నిందుతుడిని పట్టుకుని విచారించాలని బాధితులు వ్యక్తం చేస్తున్నారు.

## ఆరోగ్యమే మహా భాగ్యం..

- అమెరికా ఐ ఎన్ సి సంస్థ ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు..
- 25 గ్రామాలను దత్తత తీసుకున్న భూపతి రాజు..



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతదేశంలో పర్యటిస్తూ ఆంధ్రప్రదేశ్ లోని సుమారు 25 గ్రామాలను దత్తత తీసుకుని బుధవారం అల్లవరం మండలంలో గోడి, గోడిలంక, కొమరగిరి పట్నం, దత్తత తీసుకున్న గ్రామాలును సందర్శించి డాక్టర్ భూపతి రాజు పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఆయన గొప్ప మానవతావాది, ఆదర్శమూర్తి, మాతృభూమికి సేవలు అందించాలనే ఉద్దేశంతో ఎడాప్టుడు ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ ఐ ఎన్ సి అమెరికా సంస్థను స్థాపించి పల్లె వాసులకు మంచి ఆరోగ్యం అందించే ఉద్దేశంతో గ్రామాలను దత్తత తీసుకుని గ్రామ ప్రజల అభివృద్ధికి శ్రమించే నిత్య కృషవలుడు అని ఆయా గ్రామ ప్రజలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు, గోడిలంక గ్రామ సర్పంచ్ లక్ష్మీపతి రాజు, కొమరగిరిపట్నం టిడిపి సీనియర్ నాయకులు గోపిరాజు, గోడి గ్రామ సర్పంచ్ తోట శ్రీదేవి నరసింహారావు, ఎంపీటీసీ కాండ్రేగుల వాణి అచ్చుతుమ్, రామం సూరిబాబు రాజు, సుర్పరాజు రంగరాజు, కడలి రామసత్యనారాయణ, మంగం నాగేశ్వరావు, గ్రామ పెద్దలు, సంబంధించిన గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



### కార్తీక మాస వనభోజనాలకు ముఖ్య అతిథిగా

## ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్




**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం ముల్లూరు గ్రామంలో కార్తీక మాసం సందర్భంగా ముల్లూరు గ్రామస్తులు వనభోజనాలు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్, అలాగే మాజీ జెడ్పిటి కన్యకా పరమేశ్వరి, అరకు పార్లమెంటు అధికారి ఎడవల్లిభాస్కర్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎడవల్లి భాస్కర్ రావుగారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం చెట్టుకి, పుట్టకి, పాముకి,ఆకాశానికి, సూర్యుడికి, చంద్రుడికి, భూమికి సంప్రదాయంగా మొక్కవలసిన కార్యక్రమం ఇది అని హిందువులు ప్రతి ఒక్కరు సంప్రదాయంగా జరుపుకోవాలని ఇది మంచి కార్యక్రమం అని ఈ కార్యక్రమానికి అందరూ కుల మత బేధం లేకుండా పాల్గొని జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జమాల్ ఖాన్ గారు మాట్లాడటం జరిగింది ఈ కార్యక్రమం కులం,మతం బేదం అనేది లేకుండా అందరూ కలిసికట్టుగా చేసుకోవాలని ఈ కార్యక్రమానికి తనని ముఖ్య అతిథిగా ఆహ్వానించినందుకు ముల్లూరుగ్రామస్తులకు నా హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలుపుతున్నాను అని తెలియచేసారు. ఇకముందు ఏ కార్యక్రమాలు జరిపిన తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని జమాల్ ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముల్లూరు గ్రామస్తులు జమాల్ ఖాన్ గారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముల్లూరు గ్రామస్తులు, మహిళలు పాల్గొనడం జరిగింది.

### ఆశా వర్కర్స్

## కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆశా వర్కర్స్ కి 2024 ఫిబ్రవరి 9వ తేదీన ప్రభుత్వం జరిపిన చర్చల్లో ఆశా యూనియన్ (సిఐటియు) రాష్ట్ర నాయకత్వంతో ప్రభుత్వ అధికారులు జరిపిన చర్చల్లో ఇచ్చిన మినిట్స్ కాపీలకు జీవోలు, సర్కులర్లు ఇవ్వాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఈనెల 18వ తేదీన జిల్లా వ్యాప్తంగా ధర్నా నిర్వహిస్తున్నామని తెలియజేస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరసింహ నాయక్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 2024 ఫిబ్రవరి 9వ తేదీన ప్రభుత్వంతో జరిపిన చర్చల్లో అధికారులు ఇచ్చిన మినిట్స్ కాపీలకు జీవోలు, సర్కులర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmangarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 9246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publications, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com